ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 10, సెప్టెంబర్ 2026 16 పేజీలు



## సాగర్ ఆయకట్టుకు గోదావరి నీరు విడుదల

మంత్రి ఉత్తమ్‌తో మంత్రి తుమ్మల చర్చలు

మధిర, ఎర్రుపాలెం మండలాలకు అందనున్న గోదావరి నీరు

మధిర, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

2వ పేజీలో...



# ఐదు పంచాయతీలను తిరిగి భద్రాద్రిలో కలపాలి

రామయ్య క్షేత్ర అభివృద్ధికి సరిహద్దుల సమస్యే అడ్డంకి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వినతులు

దేవస్థానానికి చెందిన 900 ఎకరాల భూముల వినియోగానికి ఇబ్బందులు

పొదెం వీరయ్య ఆధ్వర్యంలో కేంద్ర మంత్రికి వినతిపత్రం

భద్రాచలం, సెప్టెంబరు 9(ప్రభాతవార్త)

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధితో పాటు పట్టణంలోని దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరి ష్కారం లభించాలంటే ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఐదు గ్రామపంచాయ తీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లో కలపాలని ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు కేంద్ర హోంశాఖ సహా య మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కోరారు.

ఆలయ భూములపై ప్రత్యేక దృష్టి

సీఎస్‌లో...



2వ పేజీలో...

## రామయ్య సన్నిధిలో కేంద్ర మంత్రి బండి సంజయ్

దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు

భద్రాచలం కల్చరర్, సెప్టెంబర్ 9(ప్రభాతవార్త):
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామివారిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు మంత్రికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. దేవస్థానం వేద పండితులు మంత్రికి వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థానం ఈవో కే. దామోదర్‌రావు ఆలయ మర్యాదలతో

## వైద్యం వికటించి ఐదు నెలల బాలుడు మృతి

యామిని ఆస్పత్రిలో ఘటన

వైద్యుల నిర్లక్ష్యమే కారణం అంటూ బాధితుని ఆందోళన



కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ఐదు నెలల పసికందును కోల్పోయిన కోయ తల్లిదండ్రుల కన్నీటి విలాపం అందరినీ కంటతడి పెట్టించింది.

2వ పేజీలో...



## పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

మూడు సంవత్సరాల జిల్లా పర్యాటక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

పీఎం సేతు, ప్రగతి పోర్టల్‌పై సమగ్ర వివరాలు విశ్లేషించాలి

పర్యాటక అభివృద్ధి, జ్ఞాన భారతం మిషన్‌పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొ జిల్లా కలెక్టర్

16వ పేజీలో...

2వ పేజీలో...



# చదువుల కోసం వెళ్లిన బిడ్డ.. తిరిగిరాని లోకాలకు!

సాత్విక్ మృతితో కన్నీరుమున్నీరైన కుటుంబం..

గురుకులంలో విషాదఛాయలు

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త: చదువుకుని ప్రయోజకుడవుతాడని కన్న తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. తమ కష్టాలన్నీ తీర్చే కొడుకుగా ఎదుగుతాడని కలలు కన్నారు. మెరుగైన విద్య అందాలనే ఉద్దేశంతో గురుకుల పాఠశాలలో చేర్పించారు. ఉదయాన్నే లేచి పుస్తకాలు పట్టుకుని బడికి వెళ్లే ఆ బాలుడు.. చదువులో రాణిస్తూ మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేస్తాడని కుటుంబసభ్యులు ఆశించారు. కానీ విధి చిన్నచూపు చూసింది. ఎనిమిదో తరగతి చదువుతున్న సాత్విక్ ఇక లేడన్న వార్త ఆ కుటుంబాన్ని ఒక్కసారిగా విషాదంలోకి నెట్టింది. రఘునాథపాలెంలోని ..మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో.. ఎనిమిదో తరగతి చదువుతున్న సాత్విక్ మృతి చెందడంతో పాఠశాలలో విషాదం అలుముకుంది. నిన్నటి వరకు తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు ఇక కనిపించడని తెలిసి తోటి విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు.

### అమ్మానాన్నల ఆశలన్నీ..

పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారు. తాము ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నా పిల్లలు మాత్రం మంచి చదువులు చదవాలని కోరుకుంటారు. సాత్విక్ విషయంలోనూ అదే జరిగింది. చదువుకు దూరంగా ఉండకూడదని, మంచి విద్యతో జీవితంలో

## చదువుల కోసం వెళ్లిన బిడ్డ.. తిరిగిరాని లోకాలకు!

మొదటి పేజీ తరువాయి..

ఉన్నతంగా ఎదగాలని భావించి గురుకులంలో చేర్పించారు. తమకు దూరంగా ఉన్నా.. పాఠశాలలో సురక్షితంగా ఉంటాడనే నమ్మకంతో బిడ్డను అక్కడ ఉంచారు. సెలవులకు ఇంటికి వచ్చినప్పుడు కొడుకును చూసి మురిసిపోయే తల్లిదండ్రులు.. భవిష్యత్తులో అతని విజయాలను చూడాలని ఎన్నో కలలు కన్నారు.కానీ ఒక్క విషాద ఘటనతో ఆ ఆశలన్నీ ఆవిరయ్యాయి. బిడ్డను చదువు కోసం పంపించిన తల్లిదండ్రులకు అతని మృతదేహాన్ని చూసే పరిస్థితి రావడం ఎంతటి విషాదమో మాటల్లో చెప్పలేనిది. కొడుకు ఇక తిరిగిరాడనే వాస్తవాన్ని జీర్ణించుకోలేక కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు... చదువుకుని పెద్దవాడవుతాడని పంపించాం.. ఇలా తిరిగిరాని లోకాలకు వెళ్తాడని ఊహించలేదు".. అంటూ వారు పడుతున్న వేదన చూపరులను సైతం కంటతడి పెట్టిస్తోంది.

### స్నేహితుడి జ్ఞాపకాల్లో..

గురుకులంలో కలిసి చదువుకునే పిల్లల మధ్య ప్రత్యేకమైన అనుబంధం ఉంటుంది. ఒకే గదిలో ఉండటం.. ఒకే చోట భోజనం చేయడం.. కలిసి చదువుకోవడం.. కలిసి ఆటలు ఆడుకోవడం.. ఒకరి కష్టాన్ని మరొకరు పంచుకోవడం వారి నిత్యజీవితంలో భాగం. అలాంటి స్నేహితుడు ఒక్కసారిగా దూరం కావడంతో తోటి విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.నిన్నటి వరకు తమ మధ్య తిరిగిన సాత్విక్ ఇక లేడన్న విషయాన్ని వారు నమ్మలేకపోతున్నారు. పాఠశాల ఆవరణలో అతని జ్ఞాపకాలు ప్రతి అడుగులోనూ కనిపిస్తున్నాయి. తరగతి గదిలో ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్నా.. విద్యార్థుల మనసుల్లో మాత్రం సాత్విక్ జ్ఞాపకాలే మెదులుతున్నాయి. స్నేహితుడిని కోల్పోయిన బాధను వారు మాటల్లో చెప్పలేకపోతున్నారు.

### ప్రశ్నలకు సమాధానాలు కావాలి

బాలుడి మృతి వెనుక అసలు కారణాలు ఏమిటన్నది అధికారిక విచారణలో పూర్తిగా వెలుగులోకి రావాల్సి ఉంది. ఏ చిన్నారి ప్రాణం కూడా అమూల్యమే. ముఖ్యంగా తల్లిదండ్రులు నమ్మి అప్పగించిన గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, వసతి, ఆహారం, పర్యవేక్షణ వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఉండాలి.ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఏదైనా లోపం ఉన్నట్లు తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

### ఒక కుటుంబానికి తీరని లోటు..

సాత్విక్ మృతి కేవలం ఒక పాఠశాల విద్యార్థిని కోల్పోవడం కాదు.. ఒక కుటుంబం తమ భవిష్యత్తును కోల్పోయిన విషాదం. తల్లిదండ్రులకు బిడ్డ అంటే కేవలం కుటుంబ సభ్యుడు కాదు.. వారి ఆశలకు ప్రతిరూపం. అతని నవ్వు, మాట, అడుగులు, చదువు, భవిష్యత్తుపై వారు కట్టుకున్న కలలన్నీ ఇప్పుడు జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి.సాత్విక్ తిరిగి రాడు. కానీ అతని మృతి మరో కుటుంబానికి ఇలాంటి కన్నీటి పరిస్థితి రాకుండా వ్యవస్థను మేల్కొలపాలి. గురుకులాల్లో చదువుతున్న ప్రతి చిన్నారి తల్లిదండ్రులకు దూరంగా ఉన్నా .. నా బిడ్డ సురక్షితంగానే ఉన్నాడు".. అనే నమ్మకంతో ఉండేలా చర్యలు ఉండాలి. చదువు కోసం ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి బిడ్డ క్షేమంగా తిరిగి ఇంటికి చేరడమే తల్లిదండ్రుల అసలైన కోరిక.సాత్విక్ మృతితో విషాదంలో మునిగిన కుటుంబానికి సానుభూతి తెలుపుతూ.. అతని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకోవడం తప్ప ఇప్పుడు అందరి చేతుల్లో మిగిలింది ఏమీ లేదు. అయితే ఈ విషాదం ఇక్కడితో ముగియకూడదు. ..ఒక సాత్విక్‌ను కోల్పోయిన బాధ.. మరో సాత్విక్‌ను కాపాడే బాధ్యతగా మారాలి...



## రామయ్య సన్నిధిలో కేంద్ర మంత్రి బండి సంజయ్

జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే రామయ్యను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు దేశ, రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలా మేలు జరగాలని శ్రీ సీతారామచంద్రస్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## సాగర్ ఆయకట్టుకు గోదావరి నీరు విడుదల

### మంత్రి ఉత్తమ్ తో మంత్రి తుమ్మల చర్చలు

### మధిర ఎర్రుపాలెం మండలాలకు అందనున్న గోదావరి నీరు

**మధిర, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

ఎల్ నినో ప్రభావం పరిస్థితులు నేపథ్యంలోజిల్లాలోని సాగర్ ఆయకట్టు కింద ఉన్న భూములకు సాగునీటిని అందించేందుకు గోదావరి జలాలను విడుదల చేయాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం మంత్రిని కలిసి సాగర్ ఆయకట్టులో సాగుకు నీటి కొరత లేకుండా చూడాలని ఇందుకు గోదావరి నీటిని విడుదల చేయాలని చేసిన విన్నపానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రైతులు ఇబ్బందులు పడకుండా, పంటలకు సకాలంలో సాగునీరు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.మంత్రి ఆదేశాలతో సాగర్ ఆయకట్టులో సాగు కోసం గోదావరి జలాలను విడుదల చేశారు. సాగర్ ఆయకట్టుకు గోదావరి నీటిని విడుదల చేయడంతో మధిర నియోజకవర్గ పరిధిలోని మధిర ఎరుపాలెం మండలాల పరిధిలోని వ్యవసాయ భూములకు గోదావరి నీరు అందనుంది.సాగర్ ఆయకట్టుయిన రెండవ జోన్ లో ఉన్నటువంటి మధిర,ఎర్రుపాలెం మండలాలకు మధిర బ్రాంచ్ కెనాల్ ద్వారా మధిర మండలం,నిదానపురం మేజర్ ద్వారా మధిర,ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు గురువారం విడుదల కానున్నాయి. రెండు మండలాల పరిధిలోని రైతుల విన్నపాల మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి గోదావరి జిల్లాల విడుదలకు సంబంధించి చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డిలతో డిప్యూటీ సీఎం చర్చించిన క్రమంలో చివరి భూములకు నీరు అందే విధంగా గోదావరి నీటి విడుదలకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు.

రైతుల సంక్షేమాన్ని సాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకొని గోదావరి జలాలను విడుదలకు కృషి చేసిన డిప్యూటీ సీఎంకు మంత్రి తుమ్మలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు . రెండు మండలాలలోని భూములకు గోదావరి జలాలు అందనుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వైద్యం వికటించి ఐదు నెలల బాలుడు మృతి

మొదటి పేజీ తరువాయి..



అళ్లపల్లి మండలం ఆనంతోగు గ్రామానికి చెందిన కిరణ్-యశోద దంపతులు అనారోగ్యంతో ఉన్న తమ బాబును మంగళవారం రాత్రి కొత్తగూడెంలోని యామిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే బుధవారం బాబు మృతి చెందినప్పటికీ తమకు సమాచారం ఇవ్వకుండా రూ.90 వేల బిల్లు చెల్లించాలని ఆసుపత్రి సిబ్బంది ఒత్తిడి చేశారని తల్లిదండ్రులు ఆరోపించారు. బాబు మృతదేహాన్ని ఒడిలో పెట్టుకుని తల్లిదండ్రులు, బంధువులు ఆసుపత్రి ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు సాగర్, సింధు తపస్వి తదితరులు కుటుంబానికి మద్దతుగా నిలిచారు. మరోవైపు ఆసుపత్రి యాజమాన్యానికి కాంగ్రెస్ కార్పొరేటర్లు మద్దతుగా నిలిచినట్లు సమాచారం. చిన్నారి మృతిపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.

## గణపతి ఉత్సవాలకు పకడ్బందీ భద్రత

### శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గణపతి ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ముందస్తు సమావేశాలు నిర్వహించి నిబంధనలు, భద్రతా సూచనలు వివరించాలని తెలిపారు. శోభాయాత్రల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, శాంతిభద్రతలకు విఘాతం



కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుకు ప్రాధాన్యతనిస్తూ నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, బాధితులకు సత్వ ర న్యాయం అందించాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాలు, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్‌పై నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, డీసీఆర్బీ డీఎస్పీ మల్ల య్యస్వామి, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్నబాబు, సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు డ్రైవర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి : ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

పోలీసు వాహనాలను ఎల్లప్పుడూ మంచి కండిషన్‌లో ఉంచాలని, నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు. జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో వివిధ పోలీస్‌స్టేషన్లు, అధికారుల వినియోగంలోని వాహనాలను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. వాహనాల కండిషన్, పనితీరు, నిర్వహణ తీరును పరిశీలించిన ఎస్పీ డ్రైవర్లతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి డ్రైవర్ తన వాహనం పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, అత్యవసర విధుల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలకు వేగంగా చేరుకోవడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ ఇ.శ్రీనివాస్, ఆర్ఐ ఎంటీఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

జూలూరుపాడు, (ప్రభాతవార్త, సెప్టెంబర్ 9:

దేవాలయాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జీనత్ కుమార్ బుధవారం తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దేవాలయ చోరీ కేసును ఛేదించి, సదరు కేసులో ప్రమేయం ఉన్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కొమ్ముగూడెం గ్రామంలోని దేవాలయంలో జరిగిన హుండీ చోరీ సంబంధించి నమోదైన కేసులో దర్యాప్తు చేపట్టగా సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారం ఆధారంగా నిందితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేసినట్లు



తెలిపారు. ఈ నేపథ్యంలో సాయిబాబా గుడి వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం అదుపులోకి తీసుకొని విచారించగా, గతంలో పలు ప్రాంతాల్లోని దేవాలయాల్లో హుండీలను పగులగొట్టి నిందితులు నగదు చోరీలకు పాల్పడినట్లు వెల్లడైందన్నారు. నిందితులు రాత్రి సమయంలో జనసంచారం లేని దేవాలయాలను గుర్తించి, ఎవరూ లేని సమయాన్ని గమనించి దేవాలయాల్లోకి ప్రవేశించి హుండీలను పగులగొట్టి అందులోని నగదును చోరీ చేయడం అలవాటుగా చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలిందని తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ.5,798లు నగదు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల నిర్వాహకులు భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

## నేరాలు-దారుణాలు

## రఘునాథపాలెం గురుకుల పాఠశాలలో విషాదం

**ఆటలాడుతూ ఒక్కసారిగా కుప్పకూలిన**

**8వ తరగతి విద్యార్థి**

**ఆసుపత్రికి తరలించేలోపే మృతి**

**గుండెపోటుతో మృతి చెందినట్లు అనుమానం**

రఘునాథపాలెం ప్రభాత వార్త సెప్టెంబర్ 9:



రఘునాథపాలెం మండలంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో విషాద ఘటన చోటుచేసుకుంది. పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న సాత్విక్ (14) బుధవారం ఉదయం తోటి విద్యార్థులతో కలిసి ఆటలాడుతుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు వెంటనే పాఠశాల సిబ్బంది అతడిని ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ, ఆసుపత్రికి చేరుకునేలోపే మృతి చెందినట్లు సమాచారం. సాత్విక్‌కు ఆకస్మికంగా గుండెపోటు రావడం వల్లే మృతి సంభవించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే మృతికి ఖచ్చితమైన కారణాలు వైద్య పరీక్షలు, అధికారిక నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. మృతుడు తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన హరీష్, ప్రియాంక దంపతుల కుమారుడు. బాలుడి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, తోటి విద్యార్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఘటనపై పాఠశాల సిబ్బంది, అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

## బంగారు ఆభరణాలు చోరీ

దుమ్ముగూడెం :(ప్రభాతవార్త (సెప్టెంబర్ 9)



దుమ్ముగూడెం మండల పరిధిలోని డబ్ల్యూ ఎల్ రేగుబల్లి గ్రామానికి చెందిన వల్లెపోగు కామేశ్వరి అనే మహిళ ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చొరబడి బుధవారం బంగారు ఆభరణాలను చోరీ చేశారు బాధితురాలు కామేశ్వరి తన కుమార్తెతో కలిసి బుధవారం పనుల నిమిత్తం బయటకు వెళ్ళింది తిరిగి సాయంత్రం ఇంటికి రాగా ఇంట్లో ఉన్న బీరువా తెరిసి ఉండడంతో కంగారుపడి చూడగా బీరువాలో దాసి ఉంచిన సుమారు నాలుగు లక్షల రూపాయలు విలువ చేసే బంగారు గొలుసు ఉంగరాలు చెవి బుట్టలు పట్టీలు చోరీకి గురైనట్లు గుర్తించారు దీంతో బాధితురాలు దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది

## నార్కోటిక్ డాగ్ తో పోలీసుల ప్రత్యేక తనిఖీలు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 9)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు నార్కోటిక్ డాగ్‌ను ఉపయోగించి అనుమానిత ప్రాంతాలు అనుమానిత వ్యక్తులపై దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సోదాలు నిర్వహించారు దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో ఎస్సై జగన్మోహనాచారి తమ సిబ్బందితో ఈ తనిఖీలు చేపట్టారు గంజాయి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లక్ష్మీ నగరం ములకపాడు పెద్దనల్లబెల్లి ప్రాంతాల్లో దాడులు సోదాలు నిర్వహించారుగంజాయి తరలించినా సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లు తెలిస్తే వెంటనే దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలిపారుప్రజలందరూ సహకరించి గంజాయి రహిత సమాజం కోసం కృషి చేయాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు



## పోషణే ప్రగతికి పునాదిమన అంగన్వాడి

**మన బాధ్యపోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించాలి**

**అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి**

**తొలి 1,000 రోజులు అత్యంత కీలకం : ఐటీడీఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):



పోషకాహార లోపాన్ని అధిగమించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఐటీడీఏ పీవో ఐఏఎస్ అధికారి బి.రాహుల్ అన్నారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, మహిళల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించడంలో అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని సూచించారు. బుధవారం భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో పోషణ మాసం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పీవో బి.రాహుల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పోషణ మాసం నినాదమైన 'మన అంగన్వాడి.. మన బాధ్యత'కు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాల్లో షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఐసీడీఎస్, పోషణ అభియాన్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఇతర శాఖల సమన్వయంతో నెలరోజుల పాటు పోషణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి సత్ఫలితాలు సాధించాలని కోరారు. తొలి 1,000 రోజులపై ప్రత్యేక దృష్టిజిల్లా సంక్షేమ అధికారి జే.స్వర్ణలత లెనినా మాట్లాడుతూ పోషకాహార లోపాన్ని తగ్గించడం, ప్రతి కుటుంబానికి సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను వివరించడం, చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలను అందించడం పోషణ మాసం ప్రధాన ఉద్దేశమన్నారు. ముఖ్యంగా గర్భధారణ నుంచి చిన్నారి జీవితంలోని తొలి సంవత్సరాల వరకు ఉండే మొదటి 1,000 రోజులు అత్యంత కీలకమైనవని తెలిపారు. ఈ కాలంలో తల్లులు, కుటుంబ సభ్యులకు సరైన పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, శిశు సంరక్షణపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. పోషణ మాసం విజయవంతం కావాలంటే ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమన్నారు. ప్రతి తల్లి తన బిడ్డకు సమతుల్యమైన పోషకాహారం అందించడంతో పాటు స్థానికంగా లభించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను కుటుంబాలు వినియోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీటీడీవో రాధమ్మ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రతాప్, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ పొనుగోటి సంపత్, పోషణ అభియాన్ డీపీఏ బి.రాము, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని ఇంటర్ విద్యార్థి మృతి

**గంగారంలో విషాదం**

సత్తుపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో ఇంటర్ విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. పోలీసులు బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం గంగారం గ్రామానికి చెందిన తమ్మిరెడ్డి జయ చంద్ర రెడ్డి, సునీత దంపతులకు కుమారుడు, కుమార్తె సంతానం. కుమారుడైన తమ్మిరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి(19) ఖమ్మం ప్రవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయసంవత్సరంచదువుతున్నాడు. గత మూడు రోజుల క్రితం ఇంటికి వచ్చిన శ్రీ చరణ్ రెడ్డి ఇంటి వద్దనే ఉంటున్నాడు. మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో సున్నీతో ఫ్యాన్ కి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే శ్రీ చరణ్ రెడ్డి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని సత్తుపల్లి మార్చురీకితరలించిఎస్సై కవిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారెక్కిన సీపీఐ సీనియర్ నేత కిలారు ప్రసాద్ బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్‌లో బుధవారం భారీ చేరికలు జరిగాయి. సీపీఐ సీనియర్ నేత కిలారు ప్రసాద్ ఆధ్వర్యంలో పాత కొత్తగూడెం 11వ డివిజన్‌కు చెందిన సుమారు 100 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో పార్టీలో చేరారు. అంతకుముందు 100 మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీగా తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని, తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. కొత్తగా చేరిన కిలారు ప్రసాద్, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రజా గొంతుక.. కాళోజీ!

**అన్యాయంపై కలమెత్తిన మహనీయుడికి ఐటీడీఏలో ఘన నివాళి**

భద్రాచలం, సెప్టెంబర్ 9:(ప్రభాతవార్త):



ప్రజల సమస్యలను తన కలం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో కాళోజీ 113వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ కోసం జీవితాంతం పోరాటంనిజాం నిరంకుశ పాలన, అరాచకానికి వ్యతిరేకంగా కాళోజీ తన కలాన్ని ఆయుధంగా మలిచారని డేవిడ్ రాజ్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజల పక్షాన నిలిచిన మహనీయుడని కొనియాడారు. అన్యాయాన్ని ఎదిరించడమే కాళోజీ జీవన విధానమన్నారు.గిరిజన సేవే నిజమైన నివాళికాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గిరిజనుల సంక్షేమానికి అధికారులు, సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని డేవిడ్ రాజ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్డీసీ ఆనంద్ కుమార్, పీవీటీజీ అధికారి గన్యా నాయక్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్‌లలో డీఏఓ ఆకస్మిక తనిఖీలు

**ఎరువులు, విత్తనాల నిల్వలు..**

**రికార్డుల పరిశీల రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని ఆదేశం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్)లో జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) బాబూరావు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాల సరఫరా, వాటి నిల్వలు, విక్రయాల తీరును పరిశీలించేందుకు పీఏసీఎస్‌లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా సంఘాల్లో అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాల నిల్వలను పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలు, విక్రయాల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రైతులకు నిర్ణీత ధరలకు ఎరువులు, విత్తనాలు అందుతున్నాయా లేదా అనే అంశాలపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఎరువుల కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరానికి అనుగుణంగా నిల్వలను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా నకిలీ, నాణ్యత లేని విత్తనాల విషయంలో రైతులు నష్టపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. విత్తనాలు, ఎరువుల విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.అనంతరం రైతులతో మాట్లాడిన డీఏఓ బాబూరావు వారి వ్యవసాయ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంటల సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, ఎరువులు, విత్తనాల లభ్యత తదితర అంశాలపై రైతుల నుంచి వివరాలు సేకరించారు. రైతులకు అవసరమైన సమయంలో వ్యవసాయ ఇన్‌పుట్స్ అందుబాటులో ఉండేలా అధికారులు, పీఏసీఎస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. తనిఖీల సందర్భంగా రికార్డుల నిర్వహణ, నిల్వల పర్యవేక్షణపై కూడా పలు సూచనలు చేశారు. మండల వ్యవసాయ అధికారి శంకర్, ఆయా పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తర ద్వారం పనులు డిసెంబరులోపే పూర్తి

**పుష్కరాల నాటికి ఘాట్ల**

**అభివృద్ధి పూర్తి చేయాలి**

**రామనవమి నాటికి అన్ని పనులు**

**సిద్ధం చేయాలి**

**అధికారులకు ఐటీడీఏ**

**పీవో బి.రాహుల్ ఆదేశం**

భద్రాచలం, సెప్టెంబరు 9(ప్రభాతవార్త):



శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునఃనిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఐటీడీఏ పీవో బి.రాహుల్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు .చిత్రకూట మండపం, గోశాల, అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాలయ మార్గం, ఉత్తర ద్వార దర్శనం తదితర ప్రాంతాలను పరిశీలించారు.రామాలయంలోని మాడవీధులు, పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ ఏడాది డిసెంబరులో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నాటికి ఉత్తర ద్వార దర్శనం పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జరిగే శ్రీరామనవమి ఉత్సవాల నాటికి మిగిలిన అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు .రాష్ట్ర మంత్రుల సూచనలు, దేవస్థానం ఆగమ శాస్త్ర పండితుల సూచనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు.అగ్రిమెంట్‌లో నిర్దేశించిన గడువు కంటే ముందుగానే పనులు పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్టర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. 2027 జూన్-జూలైలో జరగనున్న గోదావరి పుష్కరాల ప్రారంభం నాటికి ఘాట్ల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ఘాట్లను భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు.పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ నిర్ణీత గడువులో పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షి ంచాలని రాహుల్ అన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్‌రావు, ఐటీడీఏ ఈఈ మధుకర్, దేవస్థానం డీఈ రవీందర్‌రావు, ఆర్కిటెక్చర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళలకు ఘనంగా సామూహిక శ్రీమంతం

**మహిళలకు గౌరవం ఇవ్వడం భారతీయ సంస్కృతిలో భాగం**

**ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్**

సారపాక, ప్రభాతవార్త:



మహిళలకు గౌరవం ఇవ్వడం భారతీయ సంస్కృతిలో భాగం అని సారపాక ఉపసర్పంచ్ కన్నదారి రమేష్ అన్నారు.సారపాక లో గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంత కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, వార్డు సభ్యురాలు నవ్యశ్రీ పాల్గొని గర్భిణీ మహిళలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి పండ్లు, గాజులు, పూలు, వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీమంతం వంటి సంప్రదాయ కార్యక్రమాలు గర్భిణీ మహిళల్లో ఆనందం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం వలన అన్ని రకాల పౌష్టికా ఆహారం అందించిన వారమవుతామని అన్నారు. క్రమం తప్పకుండా ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాలను గర్భిణీలు తీసుకోవాలని సూచించారు.గర్భిణీలకు అందుతున్న పోషకాహారం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు ,పిల్లలు పాల్గొన్నారు.

## క్రీడా మైదానంలో విద్యార్థుల సత్తా చాటాలి

**ఎస్‌జీఎఫ్ క్రీడలకు భద్రాచలం సిద్ధం**

**విద్యార్థుల ప్రతిభకు క్రీడా వేదిక్రీడల్లో పాల్గొనండి**

**ప్రతిభ చాటండి**

భద్రాచలం, సెప్టెంబర్ 9(ప్రభాతవార్త):



స్కూల్ గేమ్స్ అండ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 70వ మండల స్థాయి ఎస్‌జీఎఫ్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పోటీలను ఈ నెల 18, 19 తేదీల్లో భద్రాచలంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల భద్రాచలంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ మేరకు బుధవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు, పీడీలతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ నెల 18న బాలికలకు, 19న బాలురకు వివిధ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని తెలిపారు.పోటీల నిర్వహణకు మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు కన్వీనర్‌గా, స్కూల్ గేమ్స్ మండల స్థాయి ఆర్గనైజర్ పి.వి. రమణ, పీడీ, ఎస్ఎన్ఎం జెడ్పీహెచ్ఎస్ భద్రాచలం కోకన్వీనర్లుగా ఎం. రమేష్, పి. సుజాత వ్యవహరించనున్నారు. కమిటీల కోఆర్డినేటర్‌గా రాజా శ్రీనివాస్, మండలంలోని వివిధ పాఠశాలల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించనున్నారు.

## 176వ శతాధిక కవిసమ్మేళనకు సర్వం సిద్ధం

**దేశవ్యాప్తంగా 200 మందికి పైగా కవుల రాక**

భద్రాచలం కల్చరర్, సెప్టెంబర్ 9(ప్రభాతవార్త):



శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ ఆదివారం భద్రాచలంలోని పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో 176వ శతాధిక కవిసమ్మేళనం నిర్వహించనున్నట్లు పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్, శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధికార ప్రతినిధి వరలక్ష్మి ్మ సాయిరాం తెలిపారు.బుధవారం భద్రాచలం పట్టణంలో నిర్వహించిన శ్రీశ్రీ కళావేదిక సన్నాహక కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశవ్యాప్తంగా 200 మందికి పైగా కవులు ఈ కవిసమ్మేళనంలో పాల్గొననున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ సీఈఓ డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం, ప్లానింగ్ అధికారి డా. పార్థసారథి నేతృత్వంలో కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.కవిసమ్మేళనంలో పాల్గొనే కవులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు మెమెంటోలు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే ఎంపికైన కవులకు 'అక్షర కిరీటి' బిరుదును ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.కవిసమ్మేళనంలో పాల్గొనదలచిన కవులు 9182613680, 9346078988 నంబర్లకు వాట్సాప్ ద్వారా సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.సన్నాహక సమావేశంలో పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి సి. జకర్య, శ్రీశ్రీ కళావేదిక తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త సురేష్‌బాబు తోటమళ్ల, జిల్లా అధ్యక్షుడు జి. లక్ష్మణ్‌కుమార్, జిల్లా ప్రతినిధి ఎర్రంశెట్టి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**

**మూడు సంవత్సరాల జిల్లా పర్యాటక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.**

**పీఎం సేతు, ప్రగతి పోర్టల్‌పై సమగ్ర వివరాలు విశ్లేషించాలి.**

**పర్యాటక అభివృద్ధి, జ్ఞాన భారతం మిషన్‌పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొ జిల్లా కలెక్టర్.**

**ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 09: (ప్రభాతవార్త)**

జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఏ. వాణి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షి ంచగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ లతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి 142 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళిక, ప్రైవేట్ పెట్టుబడులను



ప్రోత్సహించడం, ప్రభుత్వ భూములతో ల్యాండ్ బ్యాంక్ గుర్తింపు, పీపీపీ విధానంలో పర్యాటక ప్రాజెక్టులు, మూడు సంవత్సరాల జిల్లా పర్యాటక కార్యాచరణ ప్రణాళిక, జ్ఞాన భారతం మిషన్, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడంతో పాటు, పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో గుర్తించిన వీకెండ్ గేట్‌వే పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, మౌళిక వసతులు, రహదారులు, త్రాగునీరు, మరుగుదొడ్లు, భద్రత, సమాచార కేంద్రాలు, తదితర సౌకర్యాలను కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు ప్రత్యేకమైన పర్యాటక సామర్థ్యాన్ని గుర్తించి మూడు సంవత్సరాల జిల్లా పర్యాటక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాధాన్యత కలిగిన పర్యాటక ప్రాంతాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, అవసరమైన మౌళిక వసతులు, పెట్టుబడి అవకాశాలు, పర్యాటక ప్రచారం తదితర అంశాలను స్పష్టమైన కాల పరిమితులతో పొందుపరచాలని తెలిపారు. జ్ఞాన భారతం మిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అందుబాటులో ఉన్న ప్రాచీన గ్రంథాలు, మాన్యుస్క్రిప్టులను గుర్తించాలని ఆదేశించారు. పర్యాటక అభివృద్ధితో పాటు నైపుణ్యాభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, ఇతర స్కిల్లింగ్ సంస్థల ఇన్‌చార్జ్‌లు, డీఆర్‌డీఏ అధికారులు కలిసి పీఎం సేతు, ప్రగతి పోర్టల్‌కు సంబంధించిన వివరాలను సమగ్రంగా విశ్లేషించాలని ఆదేశించారు. ఆయా పోర్టళ్లలో అందుబాటులో ఉన్న అవకాశాలు, నైపుణ్య శిక్షణకు సంబంధించిన కార్యక్రమాలు, జిల్లాకు ఉపయోగపడే అంశాలను గుర్తించి నివేదిక అందించాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో స్థానిక యువతకు గైడ్‌లు, హాస్పిటాలిటీ, ఫుడ్ సర్వీసెస్, టూరిజం సంబంధిత ఇతర నైపుణ్యాల్లో శిక్షణ అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యువతను పర్యాటక రంగంతో అనుసంధానం చేసేందుకు యూత్ టూరిజం క్లబ్‌లను ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాకు ప్రత్యేకమైన పర్యాటక గుర్తింపు, బ్రాండింగ్‌ను అభివృద్ధి చేసి, విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం శాఖల మధ్య సమన్వయం పెంచాలని, ప్రతి అంశంపై స్పష్టమైన బాధ్యతలు అప్పగించి పురోగతిని నిరంతరం పర్యవేక్షి ంచాలని కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమీక్షలో జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కాళోజీ అడుగుజాడల్లో నడవాలి

**శిక్షణా సహాయ కలెక్టర్ పారస్ కుమార్**

**ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు**

**ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 9: (ప్రభాతవార్త)**



తెలంగాణ వైతాళికుడు, ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి (తెలంగాణ భాషా దినోత్సవం) వేడుకలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి శిక్షణా సహాయ కలెక్టర్ పారస్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పారస్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలోని అన్యాయాలను, అక్రమాలను తన కలం బలం ద్వారా ఎండగట్టిన మహోన్నత వ్యక్తి కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతి పరిరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజాచైతన్యమే ఊపిరిగా జీవించిన కాళోజీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని, ఆయన చూపిన బాటలో, అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, కేర్ టేకర్ వెంకన్న, సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని కాళోజీ నారాయణరావు సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

## స్టెమ్‌స్పార్క్ లో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు"

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 9, ప్రభాత వార్త:**



స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో ప్రజా కవి, ప్రజాసామ్యవాది, మానవతావాది, పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని కాళోజి చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, కాళోజి తెలంగాణ ప్రాంత విలువైన సాహిత్యపు ఆస్తి అని పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిదే అన్న కవి అంటూ అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి, అన్యాయాన్ని ఎదిరించినోడే నాకు ఆరాధ్యుడని సూటిగా చెప్పిన మానవతావాది కాళోజిఅంటూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేయబడిన తెలంగాణ యాస, భాషలు నేడు పాఠ్యపుస్తకాలలో పాఠ్యంశాలుగా పొందుపరచి మన యాస, భాషలకు అద్భుతమైన గౌరవం తెచ్చుకున్నామని అన్నారు. స్కూల్ డైరక్టర్ కొండా కృష్ణవేణి , ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రెజోనేన్స్ శ్రీనివాస నగర్‌లో కాళోజీ జయంతి వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 9, ప్రభాత వార్త:**



రేజోనేన్స్ శ్రీనివాస నగర్ స్కూల్లో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ కరెస్పాండెంట్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, కాళోజీ తన రచనల ద్వారా ప్రజల సమస్యలను, సామాజిక అసమానతలను ప్రశ్నించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని అన్నారు. ఆయన ఆశయాలను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. స్కూల్ డైరెక్టర్ శ కె. నీలిమ ప్రిన్సిపాల్స్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్వేషం, విధ్వంస విధానాలతో కాంగ్రెస్ పాలన

**ఖమ్మం అర్బన్, సెక్టెంబర్09(ప్రభాత వార్త )**విద్వేషం, విధ్వంస విధానాలతో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చర్చ జరగకుండా వారి దృష్టిని మరల్చేందుకు కాంగ్రెస్ నేతలు తాజా రాజకీయాలకు తెరలేపి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని ఆ అసంతృప్తి, వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి మళ్లించే రాజకీయాలకు పాల్పడుతోందని అన్నారు. ప్రజల సమస్యలు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వ వైఫల్యాలపై సమాధానం చెప్పకుండా ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా ప్రజలను తప్పుదోవ పట్టించలేరని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు.

## తెలంగాణ సాంస్కృతిక ఉద్యోగుల సంఘం, ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 09: (ప్రభాతవార్త)**





తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు బుధవారం ఖమ్మం కలెక్టర్ ప్రాంగణంలో ఖమ్మం జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఖమ్మం జిల్లా అధ్యక్షులుగాపాగి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా బొమ్మెర ముత్యం, కోశాధికారిగా చాపలమడుగు కోటేశ్వరరావులు ఓటింగ్ ద్వారా గెలుపొందారు. ఈ ఎన్నికలో ఖమ్మం జిల్లాలోని 22 మంది తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాల్గొని ఓటు వేయడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా మునగాల వెంకటరత్నం,గౌరవ సలహాదారులుగా పమ్మి రవి, మిమిక్రీ సుధాకర్, కాల్వకట్ట జాన్, మేడ ముత్తయ్య, ఉపాధ్యక్షులుగా పరకాల అజయ్,కొమ్ము రమేష్, మిమిక్రీ భద్ర, సహాయ కార్యదర్శిగా వెంకట్ నకిరేకంటి,మాచర్ల కృష్ణ, పిడియాల లక్ష ్మణ్, ప్రచార కార్యదర్శిగా గోవింద గురవయ్య, మహిళా ప్రతినిధులుగా ఎంగల కుమారి, బీరెల్లి రమణ, కొండ్రు జ్యోతి, ముత్తమాల సునీత,కార్యవర్గ సభ్యులుగా బానోత్ రవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఆడవారికి హెచ్‌పివి టీకా సురక్షితమైనది

**వాక్సిన్ మేనేజర్ చింతల రమణ**

**ఖమ్మం వైద్య విభాగం సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త )**

మధ్య వయసు గర్భిణీ స్త్రీలకు హెచ్పివి వ్యాక్సిన్ సురక్షి తమైనదని జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ చింతల రమణ అన్నారు. బుధవారం మంచుకొండ పి. హెచ్. సి డాక్టర్ చేతన్ గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీకా కార్యక్రమం లి పాల్గొన్నారు. ఈ టీకా నిల్వ కేంద్రాన్ని, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇవ్వటమైనది. హాజరైన గర్భిణీలకు, బాలింతలకు టీకాల ప్రాముఖ్యతను వివరించటమైనది. చిన్నారులకు టీకాలే ఆరోగ్య రక్ష కావున సకాలంలో టీకాలను వేంచాలని సూచించనైనది. ముఖ్యంగా సర్వైకల్ కాన్సర్ నివారణకు వాక్సిన్ 1415 వ్ర ఆడపిల్లలకు వేస్తున్నట్లు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరనైనది. తదుపరి ఎస్. ఆర్ స్కూల్ నందు నిర్వహించిన టీకా కార్యక్రమంను పరిశీలించుట జరిగినది. 30 మంది బాలికలకు టీకా వేయటం జరిగింది. మిగతా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలుకూడా హెచ్ పి వి వాక్సినేషనకి సహకరించాలని కోరనైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ చేతన్, దివ్య శ్రీ ,, సిబ్బంది వీరన్న ఎ. ఎన్. ఎమ్స్, ఆశాలు పాల్గొన్నారు.




# అర్ధరాత్రి ఎస్పీ ఆకస్మిక తనిఖీ

## విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి : ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం అర్ధరాత్రి చుంచుపల్లి పోలీస్‌స్టేషన్, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్‌లో సీసీ కెమెరాల ద్వారా జరుగుతున్న పర్యవేక్షణను పరిశీలించి, అనుమానాస్పద కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. రాత్రివేళల్లో పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రధాన రహదారులు, జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో పోలీసుల విజిబిలిటీని పెంచాలని సూచించారు. సస్పెక్ట్, రౌడీ షీట్లను ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ సంబంధిత వ్యక్తుల కదలికలపై నిఘా కొనసాగించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలర్టింగ్, రౌండింగ్ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ రాత్రివేళల్లో నిఘాను మరింత బలోపేతం చేయాలని సూచించారు. డయల్112కు ఫిర్యాదు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలని సిబ్బందికి ఎస్పీ సూచించారు.

## కాళోజీ సేవలు చిరస్మరణీయం తెలంగాణ భాష, సాహిత్యానికి విశిష్ట సేవలు : కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



ప్రజాకవి కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో కాళోజీ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అన్యాయాలు, అసమానతలపై తన రచనలతో గళమెత్తిన కాళోజీ ఆలోచనలు నేటికీ స్ఫూర్తినిస్తున్నాయని చెప్పారు. ఆయన సేవలను గుర్తించి పద్మవిభూషణ్‌తో సత్కరించడం గర్వకారణమని, కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించడం ఆయనకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. యువత కాళోజీ జీవితం, రచనలు, ప్రజా ఉద్యమాల్లో ఆయన పాత్రను తెలుసుకోవాలని సూచించారు. తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ కాళోజీ ఆశయాలను భావితరాలకు అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్వో పద్మావతి, కలెక్టరేట్ ఏఓ అనంత రామకృష్ణ, సీపీఓ సునీత, ఓఎస్డీ వెంకటరమణతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాకవి కాళోజి ఆశయాలు ఆదర్శం ఎస్పీ కార్యాలయంలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాళోజి తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప ప్రజాకవి అని ఎస్పీ కొనియాడారు. తెలంగాణ ప్రజల జీవన విధానం, సమస్యలు, హక్కులను తన సాహిత్యంలో ప్రతిబింబిస్తూ సామాజిక మార్పు కోసం కృషి చేశారని అన్నారు. ప్రజా సమస్యలపై స్పందించే తత్వం, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకున్న నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. కాళోజి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య నాయక్, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ ఇ.శ్రీనివాస్, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, సీసీ విజయకుమార్, పోలీసు సిబ్బంది పాల్గొని కాళోజికి నివాళులర్పించారు.



## కేవీకే ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ

కొత్తగూడెం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఆధ్వర్యంలో పత్తి, మిరప, మొక్కజొన్న, వరి పంటల్లో చీడపీడలు, తెగుళ్ల నివారణపై రైతులకు శిక్షణ ఇచ్చారు. కేవీకే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డా. టి. భరత్ సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం నాలుగు మండలాలకు చెందిన గిరిజన రైతులకు జీవనోపాధి భద్రతలో భాగంగా 20+1 మేకల యూనిట్‌ను పంపిణీ చేశారు. మేకల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని డా. భరత్ తెలిపారు. ఎఫ్‌పీవో చైర్మన్ పి. పాపారావు, 35 మంది రైతులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



బాల్యవివాహాలు నిర్వహించిన మరియు సహకరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు సూచించారు. బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవం గా ఐక్యరాజ్యసమితి ప్రతిపాదించిన నవంబర్ 27వ తారీకు ను పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ సభ్యులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎవరైనా బాల్యవివాహాలు చేసిన సహకరించిన వారిపై బాల్య వివాహ నిరోధక చట్టం మరియు పోక్సో యాక్ట్ కూడా విధించబడుతుందని తెలిపారు. బాల్యవివాహాలు జిల్లాలో ఎక్కడైనా జరుగుతున్నట్టు సమాచారం తెలిసినట్లయితే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా జస్ట్ రైట్స్ వారికి తెలియజేయాలని కోరారు, ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ సభ్యులు మోహన్ మాన్సింగ్ రవిచంద్ర నాగేంద్రబాబు మోనిక పాల్గొన్నారు.

## త్రివేణిలో కాళోజీ జయంతి వేడుకలు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:




స్థానిక త్రివేణి పాఠశాల ప్రాంగణంలో కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ... తెలంగాణ భాష, యాసలు రాష్ట్ర అస్తిత్వం, సంస్కృతికి ప్రతీకలని చాటిచెప్పిన ప్రజాకవి కాళోజీ సేవలను స్మరించుకోవాలన్నారు. యువత తెలంగాణ భాషా, సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో సీఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వి. సూర్యనారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్స్ సౌజన్య, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్

కొత్తగూడెం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీన జిల్లాలలో వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ, పర్యాటక, ఇతర శాఖల అధికారులతో ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహణ, పర్యాటక రంగ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ మాట్లాడుతూ... జిల్లాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించి, వివిధ శాఖల సమన్వయంతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని ఆకర్షణీయమైన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. యువతలో పర్యాటక రంగంపై ఆసక్తిని పెంపొందించేలా చర్యలు చేపట్టడంతో పాటు, జిల్లాల్లోని పర్యాటక ప్రదేశాల ప్రచారం, అభివృద్ధిపై ఆసక్తి ఉన్న యువతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. యువ టూరిజం క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమాలను ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, సహజ పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించి, వాటి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా టూరిజం నోడల్ అధికారి అనూష, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవం ఘనంగా

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా మేయర్ మూడ్ గణేష్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు లాల్‌సింగ్ నాయక్, లంబాడి సంఘాల జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బంజారా గిరిజనుల హక్కులు, సామాజిక న్యాయం, విద్య, ఉపాధి, సంస్కృతి పరిరక్షణ కోసం సేవాలాల్ సేన చేస్తున్న కృషిని కొనియాడారు. సేన జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్ మాట్లాడుతూ భవిష్యత్‌లో యువత, మహిళా సాధికారతతో పాటు బంజారా భాష, సంస్కృతి పరిరక్షణకు మరింత కృషి చేస్తామని తెలిపారు. సేవాలాల్ సేన రాష్ట్ర, జిల్లా నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# భూముల రీసర్వే తో భూ హక్కులు పటిష్టం

### తొండల గోపవరం లో "భూ రీ సర్వే "లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



మధిర సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే తో గ్రామాల పరిధిలో రైతులకు స్పష్టమైన హక్కులను నిర్దేశించే అవకాశం కలుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మధిర మండలంలో ఎంపిక చేసిన సిద్దినేని గూడెం తుర్లపాడు నాగవరప్పాడు నక్కలగరువు తొండల గోపవరం గ్రామాలలో భూముల రిసర్వేను చేపట్టడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. వంద రోజుల పరిధిలో ఈ ఐదు గ్రామాలలో ఉన్న సర్వే నెంబర్ల ఆధారంగా బౌండరీలను నిర్దేశించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం తొండల గోపవరం గ్రామంలో ఈ భూ సర్వే కొనసాగుతున్నదని ఇప్పటివరకు గ్రామంలోని భూములకు సంబంధించి సరిహద్దును నిర్దేశించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములు సాగర్ కాలువలు రహదారులు ఇనాం భూములను గ్రామంలో ఇప్పటివరకు గుర్తించి హద్దులు నిర్దేశించడం జరిగిందన్నారు. గ్రామంలోని సర్వే నెంబర్లను ఆధారంగా క్లస్టర్ల వారిగా విభజించి రైతుల సమక్షంలో భూములను సర్వే చేసి సాటిలైట్ ద్వారా పట్టాదారు పాస్ బుక్ లో నిర్దేశించిన భూమి కి సంబంధించి హద్దులను నిర్దేశించి ఆన్లైన్ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామంలో రికార్డుల పరంగా ఉన్న భూమికి క్షేత్రస్థాయిలో ఉన్న భూమికి ఐదు నుండి 8 ఎకరాల వరకు తేడా ఉన్నదని గతంలో చైన్ లింకుల ద్వారా భూములను కొలవడం జరిగి రికార్డు చేయడం జరిగిందని ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న సర్వేలో భూములకు సంబంధించి కొంత హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. గ్రామంలో నిర్దేశించిన సర్వే కు గ్రామంలోని రైతులు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. తొండలగోపవరం రెవెన్యూ గ్రామ సరిహద్దు మొత్తం 6.6 కిలోమీటర్లు గా నిర్ణయించడం జరిగిందన్నారు. గ్రామం మొత్తం విస్తీర్ణం 573.00 ఎకరాలు ఉండగా అందులో ప్రభుత్వ సర్వే నెంబర్ల లోని విస్తీర్ణం 37.00 ఎకరాలు గా, రోడ్లు, డొంక, విశిశ కాలువ ల విస్తీర్ణం పోగా మిగిలిన పట్టా భూముల మొత్తం విస్తీర్ణం 508 ఎకరాలుగా గుర్తించడం జరిగిందని తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు తెలిపారు. ఇట్టి పట్టా భూములను క్లస్టర్ వారీగా విభజించి, సంబధిత రైతుల సమక్షంలో రీ సర్వే చేస్తున్నామన్నారు. పట్టా భూములలో ఇప్పటివరకు సుమారు 60 ఎకరాలు సర్వే పూర్తి చేసినట్లు తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాను ప్రసాద్ సర్వేయర్ జీపిఏ ఇతర సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం అధ్యక్షులుగా జక్కుల రామారావు

### పలువురు నాయకుల అభినందనలు

బోనకల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం నూతన రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా జక్కుల రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లోని రాజబహదూర్ గౌర్ హాల్, మద్దుంభవన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సు లో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కుల సాధన,




రైతాంగ ప్రయోజనాల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జక్కుల రామారావును రాష్ట్ర కౌలు రైతు సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రామారావు ఎన్నిక పట్ల సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పశ్య పద్మ, సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, యంగల ఆనందరావు లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జక్కుల రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, వారి హక్కుల సాధన కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కౌలు రైతులకు రుణ సౌకర్యం, సాగు భద్రత, పంటలకు గిట్టుబాటు ధర, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా పోరాటాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. కౌలు రైతుల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ వారి ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు.

## ఎంపీపీఎస్ కేటీపీఎస్ కాలనీ పాఠశాలలో డీఈఓ డి. వాసంతి ఆకస్మిక తనిఖీ

### గణితంపై ప్రత్యేక దృష్టి..

### ఏఎక్స్ఎల్ ప్రోగ్రాం వెంటనే ప్రారంభించాలని ఆదేశం

పాల్వంచ, సెప్టెంబర్ 9,ప్రభాత వార్త:

పాల్వంచ మండల పరిధిలోని ఎంపీపీఎస్ కేటీపీఎస్ కాలనీ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి (డీఈఓ) డి.వాసంతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్‌తో కలిసి పాఠశాలలో విద్యార్థుల అభ్యసన స్థాయిలు, పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల బేస్‌లైన్ రిపోర్టును పరిశీలించిన డీఈఓ, గణితంలో ముఖ్యంగా గుణకారాలు, భాగాహారాల్లో విద్యార్థులు వెనుకబడి ఉన్నట్లు గుర్తించారు. విద్యార్థుల గణిత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ప్రధానోపాధ్యాయురాలిని ఆదేశించారు. అలాగే పాఠశాలలో ఏఎక్స్ఎల్ ప్రోగ్రాం ఇంకా ప్రారంభించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వెంటనే అమలులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా ఉపాధ్యాయుల హాజరు నమోదు వివరాలు, రెమిడియేషన్ టైమ్‌టేబుల్, గ్రంథాలయ రికార్డులను పరిశీలించారు. కొంతమంది విద్యార్థులకు వర్క్‌బుక్స్ అందకపోవడాన్ని గమనించిన డీఈఓ, వెంటనే వారికి పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి (ఎంఈఓ)కు ఆదేశాలు జారీ చేశారు. మూడో తరగతి ఉపాధ్యాయురాలి బోధనా విధానాన్ని పరిశీలించిన అనంతరం, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా పాటిస్తూ, ప్రతి విద్యార్థికి నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలికి స్పష్టం చేశారు. డీఈఓ ఆకస్మిక తనిఖీతో పాఠశాల విద్యా ప్రమాణాలు, బోధనా నాణ్యత, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుపై అధికారులు మరింత దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు.



## సేవాలాల్ సేన 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

### పాల్వంచలో జెండా ఆవిష్కరణ..

### బంజారా గిరిజనుల అభ్యున్నతికి కృషి కొనసాగించాలని పిలుపు

పాల్వంచ,సెప్టెంబర్ 9,ప్రభాత వార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో సేవాలాల్ సేన 12వ వార్షికోత్సవ ఆవిర్భావ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్ ఆదేశాల మేరకు, సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర అధ్యక్షులు భూక్య బాబులాల్ నాయక్ సలహాతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. పాల్వంచ మండల అధ్యక్షులు జరుపుల పరమేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సేవాలాల్ సేన జిల్లా ఇంచార్జి గుగులోత్ చందర్ నాయక్, యువ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ భరత్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సేవాలాల్ సేన గత పన్నెండు సంవత్సరాలుగా బంజారా గిరిజనుల హక్కుల సాధన, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ పలు కీలక విజయాలను సాధించిందన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ సాధన, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా కృషి చేయడం, పోడు భూముల సమస్యపై "పోడుకు తోడు" పాదయాత్ర ద్వారా గిరిజనులకు పట్టాలు అందించేందుకు కృషి చేయడం, ఏజెన్సీ డీఎస్సీ ద్వారా వందలాది మంది గిరిజన యువతకు ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడంలో సేవాలాల్ సేన కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా గిరిజన జాతి ఎదుర్కొనే సమస్యలను ఐక్యంగా ఎదుర్కొంటూ, హక్కుల సాధన కోసం మరింత సమర్థంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ సేన ప్రధాన కార్యదర్శి అంగోత్ సురేష్ నాయక్, రాష్ట్ర నాయకులు ఇస్లావత్ రాందాస్ నాయక్, అజ్మీరా యోగి నాయక్, జిల్లా అధికార ప్రతినిధి వినోద్ నాయక్‌తో పాటు సేవాలాల్ సేన నాయకులు, పెద్దలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ఏరియాలో ప్రజా కవి కాళోజీ జయంతి వేడుకలు

రుద్రంపూర్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా పరిధిలోని జీఎం కార్యాలయము నందు ప్రజా కవి, స్వాతంత్ర సమరయోధుడు మరియు తెలంగాణ ఉద్యమ నాయకుడయిన కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జీఎం సిహెచ్ వెంకటరమణ ముందుగా కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భముగా జీఎం మాట్లాడుతూ... కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషకరం అని అన్నారు. ఆయన రచనలు సామాజిక సమస్యలపై కఠినమైన విమర్శలతో, వ్యంగ్యంతో నిండివుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎంతో పాటు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ జే. గట్టయ్య, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అధికారుల సంఘం కొత్తగూడెం ఏరియా జాయింట్ సెక్రెటరీ ఏ.ఉపేంద్ర బాబు, ఎస్ఓటు జీఎం ఎం.గోవింద రావు, ఇన్చార్జి ఏరియా ఇంజనీర్ జె.క్రిస్టఫర్, డిజిఎం (ఫైనాన్స్) ఐ సుధీర్, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి మరియు జీఎం కార్యాలయ వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, సిబ్బంది కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# ఒక్క కిట్.. ఎన్నో ప్రమాదాలు!

## అవగాహన లేక 'అన్‌వాంటెడ్ కిట్'తో స్వీయ వైద్యం..

## మహిళల ఆరోగ్యంతో చెలగాటం

## అవాంఛిత గర్భధారణకు మందు ఒక్కటే పరిష్కారం కాదు..

## వైద్యుల సూచన తప్పనిసరి

## పట్టించుకోని జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్.?




కొత్తగూడెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

గర్భధారణ నిర్ధారణ అయిన వెంటనే వైద్యుడిని సంప్రదించకుండా మెడికల్ షాపులో లభించే 'అన్‌వాంటెడ్ కిట్' వంటి గర్భ విచ్ఛిన్న మందులను స్వయంగా వినియోగించడం మహిళల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి మందులు సులభంగా లభిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఔషధ నియంత్రణ అధికారులు మెడికల్ షాపులపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గర్భ విచ్ఛిన్న మందులు సాధారణ మాత్రలు కావని గైనకాలజిస్టులు స్పష్టం చేస్తున్నారు. గర్భం ఎన్ని వారాలది, గర్భం గర్భాశయంలోనే ఉందా, మహిళ ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది, గతంలో ఏవైనా గర్భధారణ సమస్యలు ఉన్నాయా, తీవ్రమైన రక్తహీనత వంటి సమస్యలు ఉన్నాయా అనే అంశాలను వైద్యుడు ముందుగా పరిశీలించాల్సి ఉంటుంది. అవసరాన్ని బట్టి వైద్య పరీక్షలు, అల్ట్రాసౌండ్ తదితర పరీక్షలు సూచించిన తర్వాతే సరైన వైద్య విధానాన్ని నిర్ణయిస్తారు.

### ఒక్క కిట్.. ఎన్నో ప్రమాదాలు!

ఒక గర్భ పరీక్ష పాజిటివ్ వచ్చింది.. వెంటనే మెడికల్ షాపుకు వెళ్లి 'అన్‌వాంటెడ్ కిట్' కొనుగోలు చేయడం.. వైద్యుడిని సంప్రదించకుండానే మాత్రలు వేసుకోవడం.. కొందరిలో కనిపిస్తున్న ఈ ధోరణి మహిళల ఆరోగ్యానికి కొత్త ముప్పుగా మారుతోంది. అవాంఛిత గర్భధారణకు పరిష్కారం కోసం తీసుకునే నిర్ణయం తొందరపాటుతో కాకుండా వైద్య సలహాతో ఉండాలి. లేకుంటే చిన్న సమస్యే అత్యవసర పరిస్థితిగా మారే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### గూగుల్ సలహా.. మెడికల్ షాపు మందు.. ప్రమాదకర కలయిక

ప్రస్తుతం ఆరోగ్య సమస్య ఏదైనా ఇంటర్నెట్‌లో వెతికి పరిష్కారం తెలుసుకునే పరిస్థితి పెరిగింది. గర్భధారణ విషయంలోనూ ఇదే ధోరణి ప్రమాదకరంగా మారుతోంది. సోషల్ మీడియాలో లేదా పరిచయస్తుల ద్వారా తెలిసిన సమాచారంతో మందులు కొనుగోలు చేసి స్వయంగా వినియోగించడం సరికాదని వైద్యులు చెబుతున్నారు. ఒక మహిళకు సరిపోయే మందు, మరో మహిళకు సరిపోతుందని భావించడం వైద్యపరంగా తప్పు. గర్భధారణ దశ, ఆరోగ్య పరిస్థితి, గత వైద్య చరిత్ర వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే వైద్యుడు తగిన విధానాన్ని నిర్ణయించాలి.

### ముందుగా గర్భం ఎక్కడ ఉందో తెలుసుకోవాలి

గర్భం గర్భాశయంలోనే ఏర్పడిందా లేదా అనే విషయం నిర్ధారించుకోవడం కీలకం. ముఖ్యంగా ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ ఉంటే సాధారణ గర్భ విచ్ఛిన్న మందులు సమస్యను పరిష్కరించవు. పైగా సరైన సమయంలో చికిత్స అందకపోతే ప్రాణాపాయం కలిగే అత్యవసర పరిస్థితి ఏర్పడవచ్చు. అందుకే "పరీక్ష పాజిటివ్ వచ్చింది.. కిట్ వేసుకుంటే సరిపోతుంది" అనే ఆలోచనను విడిచిపెట్టాలని వైద్యులు సూచిస్తున్నారు.

### రక్తస్రావాన్ని సాధారణంగా తీసుకోవద్దు

మందులు తీసుకున్న తర్వాత రక్తస్రావం, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపించవచ్చు. అయితే రక్తస్రావం అధికంగా ఉండటం, తీవ్రమైన కడుపునొప్పి, తల తిరగడం, మూర్ఛ, జ్వరం లేదా తీవ్ర బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రిని ఆశ్రయించాలి. "మందు వేసుకున్నాం.. ఇక అంతా సర్దుకుంటుంది" అంటూ ఇంటివద్దే ఉండటం ప్రమాదకరం.

### మెడికల్ షాపుల బాధ్యత ఏమిటి?

అవాంఛిత గర్భధారణకు సంబంధించిన మందులు ఎవరికైనా విచ్చలవిడిగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉంటే సంబంధిత అధికారులు వాటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. నిబంధనలకు అనుగుణంగా విక్రయాలు జరుగుతున్నాయా? అవసరమైన ప్రిస్క్రిప్షన్లు, రికార్డులు నిర్వహిస్తున్నారా? అనే అంశాలను పరిశీలించాలి. మహిళల ఆరోగ్యానికి సంబంధించిన మందుల విషయంలో "అమ్మకం పూర్తయిందా?" అనే దానికంటే "సురక్షితంగా అందించామా?" అనేదే ముఖ్యమనే బాధ్యత మెడికల్ షాపులపై ఉంది.

### అవాంఛిత గర్భధారణ రాకుండా ముందస్తు జాగ్రత్తే మేలు

గర్భ విచ్ఛిన్న మందులను కుటుంబ నియంత్రణ పద్ధతిగా భావించడం కూడా సరికాదు. గర్భం రాకుండా ఉండేందుకు అందుబాటులో ఉన్న సురక్షిత గర్భనిరోధక పద్ధతులపై దంపతులు వైద్యుల సలహా తీసుకోవాలి. అవాంఛిత గర్భధారణ ఏర్పడిన తర్వాత ఆందోళన చెందడం కంటే, ముందుగానే సరైన కుటుంబ నియంత్రణ పద్ధతిని ఎంచుకోవడం ఉత్తమమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

### బిడ్డల మధ్య విరామం.. తల్లి ఆరోగ్యానికి రక్షణ

ఒక బిడ్డ తర్వాత వెంటనే మరో గర్భం రావడం తల్లికి శారీరకంగా, పోషకపరంగా ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంది. సాధారణంగా ప్రసవం తర్వాత తదుపరి గర్భధారణకు తగిన విరామం ఉండటం తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే ప్రతి మహిళ ఆరోగ్య పరిస్థితి భిన్నంగా ఉండటంతో వ్యక్తిగత వైద్య సలహా అవసరం.

### సమస్యను దాచొద్దు.. వైద్యుడిని సంప్రదించండి

అవాంఛిత గర్భధారణపై భయం, సామాజిక ఒత్తిడి, కుటుంబానికి చెప్పలేని పరిస్థితులు కొందరిని స్వయంగా మందులు తీసుకునేలా చేస్తు న్నాయి. కానీ రహ స్యంగా, భద్రంగా వైద్య సేవలు పొందే అవకాశాలు ఉన్నా యని మహి ళలు తెలు సుకోవాలి.

### చైతన్యం ఒక్కటే రక్షణ

గర్భం అనేది గూగుల్‌లో వెతికి మందు వేసుకునే విషయం కాదు. ప్రతి మహిళ ఆరోగ్య పరిస్థితి ప్రత్యేకమైనదే. స్వయంగా మం దులు వేసు కోవద్దు.. వైద్యు డిని సంప్రదించండి. అధిక రక్తస్రావం లేదా తీవ్రమైన నొప్పిని నిరక్ష్యం చేయవద్దు. అవాంఛిత గర్భధారణను నివారించేందుకు ముందస్తు కుటుంబ నియం త్రణపై అవగాహన పెంచుకోండి.

ఒక కిట్ చేతిలోకి రావడం సులభమే కావచ్చు.. కానీ దాని వినియోగంపై సరైన వైద్య నిర్ణయం లేకపోతే మూల్యం మాత్రం చాలా పెద్దదై ఉండొచ్చు. ఈ కోణంలో కథనం మెడికల్ షాపులను నేరుగా నిందించకుండా, "నిబంధనలు పాటిస్తున్నారా?" అనే ప్రశ్నను లేవనెత్తుతూ, ప్రజా చైతన్య కథనంగా ఉంటుంది.

# ఐదు పంచాయతీలు తిరిగి భద్రాద్రిలో కలపాలి

**రామయ్య క్షేత్ర అభివృద్ధికి సరిహద్దుల సమస్యే అడ్డంకి**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వినతులు**

**దేవస్థానానికి చెందిన 900 ఎకరాల భూముల వినియోగానికి ఇబ్బందులు**

**పొదెం వీరయ్య ఆధ్వర్యంలో కేంద్ర మంత్రికి వినతిపత్రం**



భద్రాచలం, సెప్టెంబరు 9(ప్రభాతవార్త)

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధితో పాటు పట్టణంలోని దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరి ష్కారం లభించాలంటే ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఐదు గ్రామపంచాయ తీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లో కలపాలని ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కోరారు.

### ఆలయ భూములపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం సరిహద్దులోని ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామపంచాయతీలు ఆంధ్ర ప్రదేశ్‌లో విలీనమయ్యాయి. దీంతో భద్రాచలం పట్టణానికి భౌగోళిక, పరి పాలనా పరమైన సమస్యలు తలెత్తాయని నాయకులు వివరించారు. ముఖ్యంగా శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానానికి సంబంధించిన సుమారు 900 ఎకరాల భూమి మరో రాష్ట్ర పరిధిలోకి వెళ్లడంతో వాటిని అభివృద్ధి కార్యక్రమా లకు సమర్థవంతంగా వినియోగించుకోవడం కష్టంగా మారిందన్నారు.

### భక్తుల క్షేత్రానికి సరిహద్దుల చిక్కులు

దేవస్థాన భూములపై ఆక్రమణలు జరుగుతున్నా పరిపాలనా పరిధి ఆంధ్ర ప్రదేశ్‌లో ఉండటంతో వాటిని అడ్డుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతు న్నాయని తెలిపారు. భద్రాచలం రామాలయ అభివృద్ధి, పర్ణశాల వంటి ఆధ్యా త్మిక ప్రాంతాల అభివృద్ధి, భక్తుల రాకపోకలకు అనుకూల వసతుల కల్పనకు ఈ భౌగోళిక విభజన సమస్యగా మారిందని పేర్కొన్నారు.

### పట్టణ సమస్యలకు పరిష్కారం కావాలంటే...

ఐదు పంచాయతీలు మరో రాష్ట్రంలో ఉండటంతో చెత్త డంపింగ్‌కు స్థలం కొరత, విద్యాసంస్థల ఏర్పాటుకు ఇబ్బం దులు, శ్మశాన వాటికలు, బరియల్ గ్రౌండ్లకు స్థలాభావం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని వివరించారు. భద్రాచలం పట్టణానికి అనుబంధంగా ఉన్న ప్రాంతాలు మరో రాష్ట్ర పరిధిలో ఉండటంతో ప్రజలు నిత్య పరిపాల నా సేవల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

### కేంద్రం చొరవ చూపాలి

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, భక్తులు, స్థానిక ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకో వాలని కోరారు. ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

### కేంద్ర మంత్రికి పొదెం వీరయ్య వినతి

శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనం, ఎటపాకలో కుటుంబ రిసెప్షన్‌లో పాల్గొనేందుకు వచ్చిన బండి సంజయ్‌కుమార్‌ను తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య బీపీ ఎల్ గెస్ట్‌హౌస్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. భద్రాచలం ప్రజల దీర్ఘ కాలిక సమస్యకు కేంద్ర హోంశాఖ ప్రత్యేకంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భద్రాచలం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ముల్ల వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాసిరెడ్డి శంభ శివరావు, కొలపూడివరుణ్, కాపుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిజం గెలిచింది.. కొవ్వొత్తులతో టీడీపీ నిరసన



**చంద్రబాబు అరెస్టుకు మూడేళ్లు..**

**భద్రాచలంలో 'బ్లాక్ డే'**

భద్రాచలం, సెప్టెంబర్ 9(ప్రభాతవార్త)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టై మూడేళ్లు పూర్తయిన సందర్భంగా భద్రాచలంలో టీడీపీ శ్రేణులు కొవ్వొత్తులు, దీపాలు వెలిగించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు బుధవారం రాత్రి కూనవరం రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద 'నిజం గెలిచింది' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడిని అర్ధరాత్రి అరెస్టు చేసి రోడ్డు మార్గంలో కోర్టుకు తరలించారని ఆరోపించారు. అనంతరం 53 రోజుల పాటు జైలులో నిర్బంధించారని పేర్కొన్నారు. చంద్రబాబుపై నమోదైన కేసుల్లో న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల నుంచి ఊరట లభించిందని తెలిపారు. ఆయన అక్రమ అరెస్టును నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని 'బ్లాక్ డే'గా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాసరావు, తాళ్లూరి చిట్టిబాబు, నూతలపాటి దాసయ్య, పోటు వెంకటేశ్వరరావు, కొడాలి లక్ష్మీనరసింహారావు, కొండవీటి చిరంజీవి, బాచినేని రాంబాబు, కొండవీటి అశోక్, కొర్లపాటి రాము, కొండవీటి రమేష్, మద్దిపాటి రాము, పోటు రాంబాబు, రాకేష్, నూతలపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శాశ్వత భూ పరిష్కారం

**తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక భూభారతి చట్టం**

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆలోచనకు రైతుల హర్షం**



చంద్రుగొండ, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం రైతుల్లో నూతన ఆశలు నింపుతోంది. ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి .. రైతు ప్రయోజనాలే లక్ష్యంగా ఈ చారిత్రాత్మక చట్టాన్ని తీసుకురావడం పట్ల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో భూ సమస్యలతో రైతులు పడిన ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం, పారదర్శకంగా, అవినీతి రహితంగా, రైతులకు న్యాయం జరిగేలా ఈ భూభారతి చట్టాన్ని రూపొందించింది. ఇది కేవలం చట్టం మాత్రమే కాదు, రైతు భరోసాకు ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ అని రైతులు అంటున్నారు. చంద్రుగొండ మండలంలో పైలెట్ ప్రాజెక్టు ప్రారంభంఇందులో భాగంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచనల మేరకు చంద్రుగొండ మండలంలో మూడు గ్రామ పంచాయతీలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగింది. 1. సీతయ్యగూడెం, 2. దామరచర్ల, 3. తుంగారంఈ మూడు గ్రామాల్లో ప్రయోగాత్మకంగా భూభారతి సర్వేను ప్రారంభించారు. ఇందులో భాగంగా బుధవారం సీతయ్యగూడెం గ్రామంలో తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో భూ సర్వేను అధికారికంగా ప్రారంభించటం జరిగింది. రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు ప్రతి ఎకరాను క్షుణ్ణంగా పరిశీలించి హద్దులు నిర్ణయిస్తున్నారు. ఈ సర్వే పూర్తయితే రైతులకు దశాబ్దాలుగా ఉన్న భూ వివాదాలు, సరిహద్దు తగాదాలు, రికార్డుల్లో తప్పులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అధికారులు తెలిపారు. భూభారతి చట్టం అమలుతో తమ భూములకు భద్రత లభించిందని, ఇకపై తమ పిల్లల భవిష్యత్తుకు ధోకా లేదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు పక్షపాతిగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కి రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ,, సర్వేయర్లు, జీపీఓ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోత్ భోజ్యా నాయక్ గారు, ఆత్మ కమిటీ సభ్యులు బన్నే నాగరాజు, కిసరా భద్రయ్య, ముద్దుల రాఘవులు, కొంద్రు రామకృష్ణ, రజిని వెంకటేశ్వర్లు, కీసర వెంకటేశ్వర్లు, చేగురి ప్రసాద్, కాసిన్ని వెంకటేశ్వర్లు, సానిక రాంబాబు, సీపీఐ పార్టీ నుండి సర్పంచ్ పిట్టల రామ్ లక్ష్మయ్య, ఉప సర్పంచ్ మాయర సర్వేష్, సీపీఐ మండల సెక్రటరీ బొర్రా కేశవులు, కనకం ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ నుండి పాండ్ల అంజనరావు, జోగు వెంకటనారాయణ, ఒరుగంటి రాములు తోపాటు గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో కాళోజీ జయంతి



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

ప్రజాకవి, ప్రజల మనిషి, బహుభాషా కోవిదుడు, తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు 112వ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు గారి ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ విముక్తి కోసం కాళోజీ నారాయణరావు నిరంతరం పోరాడారని అన్నా రు. తన కవితలు, రచనలు, ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించి, తెలంగాణ సమా జాన్ని ఉత్తేజపరిచిన మహనీ యుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకు రాలు ఎస్. లలితకుమారి, గ్రేడ్-2 గ్రంథ పాలకురాలు జీ. మణి మృదుల, విద్యార్థినీ విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# సారపాక ఆడబిడ్డకు డాక్టరేట్

**ప్రభాతవార్త ప్రత్యేక కథనం..**

**వివాహం.. కుటుంబ బాధ్యతలు.. అయినా లక్ష్యం వీడలేదు!**

**చెదపురుగులపై అరుదైన పరిశోధనతో పీహెచ్‌డీ సాధించిన డా. నారపోగు కావ్య మధు**

**గ్రామీణ మహిళల కలలకు రెక్కలు తొడిగిన స్ఫూర్తిదాయక విజయగాథ**



బూర్గంపహాడ్, ప్రభాతవార్త

కలలు కనడం గొప్ప కాదు.. ఆ కలలను సాకారం చేసుకునే వరకు పట్టుదలతో ప్రయాణించడమే అసలైన విజయం. కుటుంబ బాధ్యతలు, వైవాహిక జీవితం, ఎన్నో సవాళ్లు ఎదురైనా తన విద్యా లక్ష్యాన్ని మాత్రం వదులుకోకుండా ముందుకు సాగి డాక్టరేట్ సాధించిన సారపాకకు చెందిన డా. నారపోగు కావ్య మధు నేటి యువతకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. సారపాకలో సాధారణ విద్యార్థినిగా ప్రారంభమైన ఆమె ప్రయాణం.. నేడు డాక్టరేట్ సాధించిన పరిశోధకురాలిగా ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. ఉస్మానియా యూనివర్సిటీ 85వ కాన్వొకేషన్‌లో తెలంగాణ గవర్నర్, వర్సిటీ ఛాన్సలర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకోవడం ఆమె విద్యా ప్రస్థానంలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది. ఈకార్యక్రమంలో భారత్ బయోటెక్ వ్యవస్థాపకుడు డాక్టర్ కృష్ణ ఎల్లా ముఖ్య అతిథిగా పాల్గొనగా, వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్, ఓఎస్డీలు తదితరులు పాల్గొన్నారు.

### వివాహం తర్వాతే అసలైన సవాలు

చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకున్న కావ్య మధు ఉన్నత విద్యను తన లక్ష్యంగా ఎంచుకున్నారు. డిగ్రీ అనంతరం ఆదూరి మధుతో వివాహం జరిగింది. సాధారణంగా వివాహం, కుటుంబ బాధ్యతలతో మహిళల విద్యా ప్రయాణం నెమ్మదించే పరిస్థితులు ఎదురవుతాయి. కావ్య మధు మాత్రం వివాహాన్ని తన లక్ష్యానికి అడ్డంకిగా భావించలేదు. కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఉన్నత విద్యను కొనసాగించారు. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి పరిశోధన వైపు అడుగులు వేశారు. చదువు, కుటుంబం, పరిశోధన.. ఈ మూడింటినీ సమన్వయం చేసుకుంటూ సంవత్సరాల పాటు నిరంతరం శ్రమించి చివరకు డాక్టరేట్‌ను సొంతం చేసుకున్నారు. ఆమె ప్రయాణంలో భర్త ఆదూరి మధు అందించిన ప్రోత్సాహం, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గురువుల సహకారం కీలకంగా నిలిచాయి.

### చెదపురుగులపై అరుదైన పరిశోధన

కావ్య మధు డాక్టరేట్ పరిశోధన మరింత ప్రత్యేకతనుసంతరించుకుంది. సాధారణంగా పెద్దగా ప్రాధాన్యత ఇవ్వని చెదపురుగులపై ఆమె విస్తృత పరిశోధన చేపట్టారు. నల్లమల అటవీ ప్రాంతంలో భూసారాన్ని పెంపొందించడంలో చెదపురుగుల పాత్ర, వాటి జీవ వైవిధ్యం తదితర అంశాలపై అధ్యయనం చేశారు. పరిశోధనలో భాగంగా భూసారానికి ఉపయోగపడే ఎనిమిది కొత్త రకాల చెదపురుగులను గుర్తించి, వాటిపై సమగ్ర పరిశోధన నిర్వహించారు. సాధారణంగా కనిపించే ఒక జీవిపై శాస్త్రీయ దృష్టితో పరిశోధన చేసి కొత్త అంశాలను వెలుగులోకి తీసుకురావడం ఆమె పరిశోధనా ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది.

### పరిస్థితులు కాదు.. పట్టుదలే ముఖ్యం

వివాహం తర్వాత మహిళలు తమ విద్యా, వృత్తిపరమైన లక్ష్యాలను కొనసాగించలేరనే భావనకు కావ్య మధు విజయం సమాధానంగా నిలిచింది. కుటుంబాన్ని చూసుకుంటూనే లక్ష్యాన్ని సాధించవచ్చని.. బాధ్యతలు ఉన్నాయనే కారణంతో కలలను వదులుకోవాల్సిన అవసరం లేదని ఆమె తన ప్రస్థానం ద్వారా నిరూపించారు. ఆమె సాధించిన డాక్టరేట్ కేవలం ఒక విద్యా పట్టా మాత్రమే కాదు. ఒక గ్రామీణ ఆడబిడ్డ పట్టుదలకు లభించిన గౌరవం.. ఒక కుటుంబం అందించిన ప్రోత్సాహానికి దక్కిన ఫలితం.. విద్యార్థినుల కలలకు లభించిన ధైర్యం.

### సారపాక నుంచి పరిశోధన ప్రపంచానికి

గిరిజన ప్రాంతానికి సమీపంలోని గ్రామీణ వాతావరణం నుంచి వచ్చిన కావ్య మధు తన ప్రతిభతో ఉన్నత విద్యలో ముందుకు సాగడం స్థానికంగా ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. మన ఊరి ఆడబిడ్డ.. డాక్టరేట్ సాధించింది అంటూ సారపాక ప్రజలు గర్వపడుతున్నారు. తల్లిదండ్రులు, భర్త, కుటుంబ సభ్యులకు గర్వకారణంగా నిలిచిన ఆమె భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేసి సమాజానికి ఉపయోగపడే అంశాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

### ఆమె కథ చెప్పేది ఒక్కటే

కలలకు కుటుంబ బాధ్యతలు అడ్డంకులు కావు అని లక్ష్యంపై నమ్మకం, సాధించాలనే పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని, గ్రామం నుంచి వచ్చిన ఆడబిడ్డ కూడా డాక్టరేట్ వరకు ఎదగగలదు అని నిరూపించిన వనిత కావ్య. సారపాక ఆడబిడ్డ సాధించిన ఈ విజయం.. జిల్లాలోని విద్యార్థినులందరికీ ఓ స్ఫూర్తి పాఠం.




# ఒక్క చుక్క రక్తం.. ఒక ప్రాణానికి పునర్జన్మ

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 09:**



అత్యవసర సమయంలో రక్తం అవసరమని సామాజిక మాధ్యమంలో వచ్చిన మెసేజ్‌కు వెంటనే స్పందించి,భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో రక్తదానం చేసి ఓ నిండు ప్రాణానికి అండగా నిలిచారు మొండికుంట గ్రామానికి చెందిన చలమల్ల శ్రీరామ్ రెడ్డి. ఆపదలో ఉన్న వ్యక్తికి సకాలంలో రక్తం అందించి మానవత్వాన్ని చాటుకున్న శ్రీరామ్ రెడ్డిపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.రక్తం కొనలేం.. తయారు చేయలేం.. ఒక మనిషి నుంచి మరో మనిషికి దానం చేయడం ద్వారా మాత్రమే అందించగలం. అత్యవసర పరిస్థితుల్లో ఒక్క యూనిట్ రక్తం కూడా ఒక నిండు ప్రాణాన్ని కాపాడే అమూల్యమైన సహాయంగా మారుతుంది.అలాంటి సమయంలో ఎలాంటి ఆలస్యం చేయకుండా స్పందించి రక్తదానం చేయడం ద్వారా శ్రీరామ్ రెడ్డి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.రక్తదానం కేవలం ఒక సహాయం మాత్రమే కాదు,ఆపదలో ఉన్న కుటుంబానికి భరోసాఅని,ఒక తల్లిదండ్రులకు తమ బిడ్డను తిరిగి చూసే అవకాశమని,ఒక కుటుంబానికి చిరునవ్వును అందించే మహోన్నత సేవ. శ్రీరామ్ రెడ్డి చేసిన రక్తదానం కూడా అలాంటి సేవే అని స్థానికులు అభినందిస్తున్నారు.మనిషికి మనిషే అండ అనే సందేశాన్ని తన సేవ ద్వారా చాటిచెప్పిన శ్రీరామ్ రెడ్డిని పలువురు అభినందించారు.

# దళితులను అవమానించడమే

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 09:**



నిరసన తెలిపిన ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం దళితులను తీవ్రంగా అవమానించడమేనని కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ దళిత నాయకులు డప్పులతో చేపట్టిన ఆందోళన ప్రాంతాన్ని బిఆర్ఎస్ నాయకులు శుద్ధి చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఇటువంటి పనులకు ఆదేశించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర దళితులకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బర్ల శ్వేతన్, పొడుతూరి రవి, గాండ్ల సురేష్, నర్సింహారావు, సురేందర్ రెడ్డి, ఉప్పయ్య, జైపాల్ రెడ్డి, నానాజీ పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో తెలంగాణ భాషా దినోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 09:**



మణుగూరు మండలంలోని గుట్టమల్లారంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం తెలంగాణ భాషా దినోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ప్రజారచయిత, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాళోజీ వేషధారణలో అలరించిన విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ షహీన్ మాట్లాడుతూ... కాళోజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని, మాతృభాషను గౌరవించాలని కోరారు. అకాడమిక్ డీన్ భాస్కర్ రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు స్వరూపారాణి, రేణుక, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ కు వెళ్తున్న 9 మంది సర్పంచుల అరెస్టు

**అభివృద్ధి నిధులు అడిగితే అరెస్టులా..?**

**సర్పంచుల గొంతు నొక్కుతున్న ప్రభుత్వం.**

**ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం..!**

**అరెస్టుల తో మా పోరాటాన్ని ఆపలేరు.**

**బిఆర్ఆర్ సర్పంచుల హెచ్చరిక**

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 09:**



గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సర్పంచులు చేపట్టిన 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని ప్రయోగించిందని బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ప్రజల తరఫున ప్రశ్నించేందుకు హైదరాబాద్‌కు బయలుదేరుతున్న సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని విమర్శించారు.అశ్వాపురం మండలానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచులు చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న విషయం తెలుసుకున్న పోలీసులు నిఘా పెట్టి అశ్వాపురం లోని తెలంగాణా భవన్ లో ఉన్న 9 మంది సర్పంచులను ముందస్తుగా అదుపులోకి తీసుకొని,వారితో పాటు ఉన్న నాయకులను పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా సర్పంచులు,బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సర్పంచుల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వం,వారి గళాన్ని పోలీసుల ద్వారా నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.గ్రామాల్లో ప్రజలకు కనీస వసతులు కల్పించేందుకు సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టినా,ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా అభివృద్ధిని అడ్డుకుంటూ,మరోవైపు తమ హక్కుల కోసం ప్రశ్నించే సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అరెస్టులు,నిర్బంధాలు, పోలీసు కేసులతో సర్పంచుల ఉద్యమాన్ని అణచివేయడం సాధ్యం కాదని వారు హెచ్చరించారు.ప్రజల కోసం పనిచేసే స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం అండగా నిలవాల్సింది పోయి, వారినే నిర్బంధించడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. సర్పంచులకు రావాల్సిన నిధులు, పెండింగ్ బిల్లులు,గ్రామ పంచాయతీల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోలీసులతో అడ్డుకున్నంత మాత్రాన సర్పంచుల పోరాటం ఆగదని,గ్రామాల నుంచి హైదరాబాద్ వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సర్పంచుల సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో మరింత పెద్దఎత్తున ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.ముందస్తుగా అదుపులోకి తీసుకున్న వారిలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి తో పాటు మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య,నెల్లిపాక సర్పంచ్ ముంద్రు రామకృష్ణ, ఆనందపురం సర్పంచ్ ముర్రం సమ్మయ్య, గొందిగూడెం సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి గ్రా,గొల్లగూడెం సర్పంచ్ కోంద్రు సమ్మయ్య, ఎలకలగూడెం సర్పంచ్ కలేటి నాగమణి,జగ్గారం సర్పంచ్ సున్నం తిరుపతమ్మ, చింతిర్యాల కాలనీ సర్పంచ్ కొరస అలివేలు,కల్యాణపురం సర్పంచ్ లకావత్ రామారావు లు ఉన్నారు.

# పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణపై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 09:**



మణుగూరు మండలం అన్నారం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మా కార్యక్రమం కింద రైతు కముజు చంద్ర మోహన్ పత్తి చేనులో సమగ్ర సస్యరక్షణ సాంకేతికతపై క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు బి. తాతారావు, ఆత్మా చైర్మన్ ఆవుల సర్వేశ్వరరావు, వ్యవసాయ అధికారి వి. రాహుల్ రెడ్డి, ఏఈఓ డా. కొమరం లక్ష్మణ్ రావు పాల్గొని రైతులకు సూచనలు చేశారు. పత్తిలో చీడపీడల నివారణకు రసాయనిక మందుల వాడకం తగ్గించి ఫెరోమోన్, స్టిక్కీ ట్రాప్‌లు, స్టెమ్ అప్లికేషన్, వేపనూనె వంటి పద్ధతులు పాటించాలని కోరారు. అనంతరం రైతులకు ఐపీఎం పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మా డైరెక్టర్ కుర్రి చలపతి రావు, రైతులు బత్తుల శ్రీను, జాను తదితరులు

# సింగరేణి గుర్తింపు సంఘం వైఫల్యాలపై సీఐటీయూ నిప్పులు

**మణుగూరు ఏరియాలో రాష్ట్ర కమిటీ సమావేశంలో సీఐటీయూనేతలు**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 09:**



మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ లో బుధవారం సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.గోపాల్ జెండా ఆవిష్కరణతో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ సమావేశంనిర్వహించారు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ... సింగరేణిలో గెలిచిన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కార్మికులను అబద్ధపు మాటలు, మోసపూరిత అగ్రిమెంట్లతో తీవ్రంగా వంచించిందని ధ్వజమెత్తారు. సమావేశం వివరాలను సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజిరెడ్డి విలేకరులకు వెల్లడిస్తూ... ఏఐటీయూసీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 48 హామీలలో ఒక్కదానిని కూడా నెరవేర్చలేకపోయిందన్నారు. సొంత ఇంటి కల, బినామీ పేర్ల తొలగింపు, కొత్త ఉద్యోగాల కల్పనలో గుర్తింపు సంఘం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. జెన్‌కో నుంచి రావాల్సిన రూ.56 కోట్ల బకాయిలను అడిగే ధైర్యం చేయకపోవడంతో సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, కొత్త బావులను ప్రైవేటు పరం చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ బోర్డు పేరుతో కార్మికులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర అధ్యక్షుడు మంద నరసింహారావు మాట్లాడుతూ... గుర్తింపు సంఘం కాలపరిమితి పూర్తయినందున వెంటనే సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలని, లేదా అన్ని సంఘాలకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అండర్‌గ్రౌండ్ నుండి సర్ఫేస్‌కు వచ్చి బేసిక్ కోల్పోయిన కార్మికుల తరఫున పోరాడి 23 మందికి న్యాయం చేశామని, కోల్ ఇండియాలో ఐఆర్ సెక్షన్ 14 తొలగింపు సీఐటీయూ పోరాట ఫలితమేనని పేర్కొన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సి.గోపాల్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలు, లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా అక్టోబర్ 25న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా ను, డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించే చలో ఢిల్లీ నిరసన కార్యక్రమాన్ని సింగరేణి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఏ.ముత్యంరెడ్డి, ఏ.వెంకటస్వామి, మోడే శ్రీనివాస్, డి కొమరయ్య, వల్లూరు వెంకటరత్నం, వై వెంకటేశ్వరరావు, సాయి కృష్ణ , శ్రీనివాస్, ప్రవీణ్, వినయ్, రాజమోళి, ముజాఫర్, ముత్యాల సుమన్, విల్సన్ రాజు, విజయ్ కుమార్, జి శంకర్, మాచారపు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసరాల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా మాస్‌లైన్ ధర్నా

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

నిత్యావసర సరుకుల ధరల విపరీతమైన పెరుగుదలను నిరసిస్తూ బుధవారం సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ తాహాశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు గోకినపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్యలు మాట్లాడుతూ సామాన్యుల ఆదాయాలు పెరగకపోగా, నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం




చుక్కలనంటుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల పేదల బతుకులు దుర్భరంగా మారాయని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తూ బ్లాక్ మార్కెటింగ్‌ను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అడ్డగోలుగా పెంచిన ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణ్ రావు, కంగాల భూలక్ష్మి, కుంజా అర్జున్, కారం మల్లేష్, ధర్ముల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కి ప్రాణహాని కలిగించే కుట్రపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**దమ్మపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ఉద్యమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, బీఆరఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుని హత్య చేయడానికి కుట్ర జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో బుధవారం దమ్మపేట పోలీస్ స్టేషన్ లో యసఐ బాలస్వామికి మండలంలోని పార్టీ శ్రేణులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీలో రాజకీయపరమైన వాదనలను ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా ఉపయోగించి, అనంతరం పెద్ద సంఖ్యలో వాహనాల్లో వ్యక్తులను తీసుకొని కేసీఆర్ నివాసముంటున్న ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వైపు వెళ్లడం, కేసీఆర్‌ని చంపాలంటూ చేసిన వ్యాఖ్యలు అత్యంత తీవ్రమైనవి అని అన్నారు. ఈవిషయానికి సంబంధించిన వీడియోలు టీవీ, సోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చిన నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ఫిర్యాదులో కోరారు. గత కొంతకాలంగా బీఆరఎస్ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టడం, భయభ్రాంతులకు గురిచేయడం, మా నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు లపై నిరాధారమైన ఆరోపణలతో కేసులు పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నాము. పిర్యాదు చేసిన వారిలో బిఆరఎస్ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసు బాబు, మండల సీనియర్ నాయకులు దారా యుగుందర్, అబ్దుల్ జిన్న, సర్పంచ్ యట్ల రామదాసు, వార్డు సభ్యులు దారా రాము, ఉయ్యాల లక్ష్మీనారాయణ, మాజీ కో ఆప్షన్ ఎంపీటీసీ బుడే, వెలుగోటి మహేష్, పాకనాటి శ్రీను, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, కొలికపోగు ధర్మ, కౌలురి నాగయ్య, బండ్ల లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## మెనూ చార్జీలు రూ.25లు పెంచాలి

**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**



మధ్యాహ్న భోజనం కార్మికులకు మార్కెట్‌లో పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు తగ్గట్లుగా పాఠశాల విద్యార్థుల మెనూ ఛార్జీలు రూ. 25 రూపాయలకు పెంచాలని, పెండింగ్ వేతనాలు బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలపై ఎం ఈ ఓ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ పాఠశాలలలో వంట కార్మికులు వంట నిర్వహణకు వేలాది రూపాయలు అప్పులు తెచ్చి వంట ఏజెన్సీలు నిర్వహిస్తున్నారని కానీ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో వంట బిల్లులు గుడ్ల బిల్లులు వేతనాలు సక్రమంగా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో పాఠశాలల విద్యార్థుల మెనూ చార్జీలు పెంచకుండా మెనూ చార్ట్ అమలు చేయమని మండల స్థాయి అధికారులు మధ్యాహ్న భోజన కార్మికులపై ఒత్తిడి తేవడం సమంజసం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పదివేల రూపాయలు వేతనం పెంచి అమలు చేయాలని ప్రభుత్వమే గ్యాస్ గుడ్లు అందించాలని కోరారు. మధ్యాహ్న భోజన మండల నాయకులు యామిని, సీత, వెంకటలక్ష్మి, పద్మ, శారమ్మ, పార్వతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల మధ్య మాంసం వ్యాపారం

**దుర్గంధంతో అవస్థలు**

**పాల్వంచ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**



ఇళ్ల మధ్య మాంసం వ్యాపారం నిర్వహిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని టేకులపల్లి మండలం బొమ్మనపల్లి సబ్‌స్టేషన్‌లో ఏఈగా పనిచేస్తున్న బుజ్జి కన్నయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పాల్వంచ స్వాతి స్కూల్ లైన్‌లో తనకు ఉన్న ఇంటి పక్కనే మాంసం వ్యాపారం నిర్వహిస్తూ వ్యర్థాలను అక్కడే పడేస్తుండటంతో దుర్గంధం వ్యాపిస్తోందని తెలిపారు. దుర్వాసన కారణంగా ఇంటికి కిరాయిదారులు రావడం లేదని, తాము కూడా అక్కడ నివసించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గత రెండేళ్లుగా ఇంటిని వదిలి కొత్తగూడెంలో అద్దె ఇంట్లో ఉంటున్నామని తెలిపారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల మధ్య మాంసం వ్యాపారం నిర్వహణపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, ప్రజల ఆరోగ్యం, నివాస వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను బుజ్జి కన్నయ్య కోరారు. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ స్థానిక సంస్థగా ఇలాంటి వ్యాపారాలపై పరిశీలన, లైసెన్సింగ్ తదితర అంశాల్లో చర్యలు తీసుకునే పరిధి కలిగి ఉంది.

## శిరీష కుటుంబానికి అనంత రాములు ఆపన్నహస్తం

**పాల్వంచ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**



అశ్వరావు పేట నియోజకవర్గ ఆదివాసి వైద్య విద్యార్థిని ఊకే శిరీష మానభంగం, హత్య గావించబడిన ఘటన చోటు చేసుకున్న నేపథ్యంలో పాల్వంచ పట్నానికి చెందిన టిడిపి రాష్ట్ర నాయకులు కనగాల అనంతరాములు శిరీష కుటుంబాన్ని బుధవారం వారి స్వగ్రామం నందు పరామర్శించారు. శిరీష కు జరిగిన ఘటన ఏ ఆడబిడ్డకు జరగకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న అనంతరం గురువారం జరగబోయే శిరీష దశ దిన కర్మలకు తన వంతు సహాయంగా మూడు క్వింటాల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ అభయమిచ్చే మాటకన్నా ఆదరించే చేతులు మిన్న అని చాటుకున్న వారి పెద్ద మనసును అభినందించాల్సిందే నని పలువురు అభిప్రాయపడ్డారు. గతంలో కూడా అనంతరాములు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని మరి ముఖ్యంగా ఆదివాసి కుటుంబాల పట్ల ప్రేమ అనురాగాలు చూపించేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మరియు రాజకీయ పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు.




## తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల ధర్నా

**దమ్మపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**




అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం తలపెట్టిన హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న వారిని, హైదరాబాదులో ధర్నా నిర్వహిస్తున్న రాష్ట్ర నాయకత్వాన్ని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించి డిప్యూటీ కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ మురారి రఘు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు పని భారం ఎక్కువై సతమతం అవుతున్నారని చాలీసాలను జీతాలతో నెట్టుకొస్తున్నప్పటికీ పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచలేదని అన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని పిఎంసి ప్రీ ప్రైమరీ విద్యను రద్దు చేయాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సూరమ్మ, జయ, వెంకటలక్ష్మి, సీతారామమ్మ, వజ్రమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 45రోజుల కార్యాచరణ ప్రణాళికపై మండల స్థాయి సమీక్ష

**దమ్మపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**




45 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండల స్థాయి అధికారులు, సర్పంచులతో బుధవారం సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన, ఎంపిడిఓ, తహశీల్దార్‌ల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు సర్పంచులు మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీల పరిధిలో రాత్రి వేళల్లో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని దీనివల్ల గ్రామాల్లో రహదారులు దెబ్బతింటున్నాయని, దీనిపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. అదే విధంగా అంకంపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీ పరిధిలో పశు వైద్యుడు అందుబాటులో లేకపోవడం వల్ల సకాలంలో వైద్య సహాయం అందక మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల గ్రామాల తరపున కూడా తక్షణమే పశు వైద్యుడిని నియమించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రాకపోయినా, కేంద్రాల నిర్వాహకులు పిల్లల బంధువులకు పాలు, గుడ్లు, బాలామృతం వంటి పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నట్లుగా కొందరు సర్పంచులు ఆరోపించారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.పై అంశాలపై సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**



పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుభాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ ప్రముఖ ప్రజాకవి కాజోలి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు వకృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు, జూనియర్, సీనియర్ విభాగాలుగా నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే తెలంగాణ భాష దినోత్సవ విశిష్టతను ఉషారాణి విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందజేశారు. తెలుగు భాష ఉపాధ్యాయులు వసంత కుమారి, విజయ, చందూలాల్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై బీఆర్ఎస్ దళిత సంఘం నేతల ఫైర్

### కేసీఆర్ దళితుల అభ్యున్నతికి చేసిన సేవలను మరువలేం

*వైరా టౌన్ సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త)*

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలపై వైరా బీఆర్ఎస్ దళిత సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, ఆదూరి ప్రేమ్ కుమార్, మున్నేరు సత్యానందం, గుజ్జర్లపూడి దేవరాజు, చాట్ల దానయ్య మాట్లాడారు. కేసీఆర్‌కు హాని కలిగించేలా, ఆయన మరణాన్ని కోరుకునే విధంగా ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని నాయకులు మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు హద్దులు ఉంటాయని, వ్యక్తిగతంగా దూషించడం, ప్రాణహాని కలిగించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, దళిత బంధు పథకం ద్వారా దళిత కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించే ప్రయత్నం చేశారని నాయకులు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకనే కేసీఆర్‌పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలే ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని అన్నారు. కేసీఆర్‌పై ఇకపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని బీఆర్ఎస్ దళిత సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దొంతబోయిన శ్రీనివాసరావు, భట్ట భద్రయ్య , విలాస్ సాగరం నరేష్, రేవర్ల సైదులు, రాజు సోమవారం వల్లేపు రాము, మాచర్ల శంకర్, ఏలూరు నరసింహారావు, ముదిగొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# కడారి రాకేష్ కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

*వైరా టౌన్ సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త)*

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైరా మున్సిపాలిటీ 1వ వార్డు వాసి కడారి రాకేష్ కుటుంబ సభ్యులను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారు ఫోన్‌లో పరామర్శించారు, ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హైదరాబాద్‌లో ఉండటం వల్ల స్వయంగా వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించలేకపోయానని ఎమ్మెల్యే తెలిపారు. రాకేష్ మృతి వార్త తనను తీవ్రంగా బాధించిందని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు, ప్రభుత్వం రాకేష్ కుటుంబానికి అండగా ఉంటుందని కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే మొదటగా మీ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శిస్తానని తెలిపారు, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తాను అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కోరారు, ఇట్టి కార్యక్రమంలో వైరా టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, 1వ వార్డు కౌన్సిలర్ మోరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి తిరుగుతూ నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు

### పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

### గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి

*కారేపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలో పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించామని ఇందులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ పరిసరాల్లో నిల్వ నీటిని తొలగించడంతోపాటు ఫీమో పాస్ పిచికారి చేస్తున్నట్లు బోటి తండా గ్రామ సర్పంచ్ బాదావత్ మంగీలాల్ పంచాయతీ కార్యదర్శి వెంకట్ సింగ్ అన్నారు. సింగరేణి మండలం బోటి తండా పంచాయతీలో బుధవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా పంచాయతీలో ప్రతి ఇంటి పరిసరాల్లో దోమల నివారణ మందు పిచికారి చేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టామని ఇందులో భాగంగా ఇటీవల బ్లీచింగ్ పౌడర్ చల్లడంతోపాటు దోమల నివారణ మందు స్ప్రే చేసినట్లు తెలిపారు. ప్రధానంగా స్థానికులు తమ పరిసరాలు పరిశుభ్రత మంచిగా ఉంచుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఇండ్లలో నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ ట్రాక్టర్లు వేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారుతండ గ్రామ పంచాయతీ లో ఇంటింటికి తిరిగి డ్రై డే నిర్వహించడంతో పాటు నీరు ఆగి ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం మరియు ఫీమోపాస్ స్ప్రే చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బదావత్ మంగీలాల్,వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి, ఆశ ఎంపీడబ్ల్యూ తదితరులు పాల్గొన్నారు.



# వరి పంట వేసిన రైతులు బోనస్ కోసం ఆన్లైన్ చేసుకోవాలి

### కామేపల్లి ఏవో తారా దేవి

*కామేపల్లి, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త) :*

కామేపల్లి మండలం లో వరి పంట వేసిన రైతులు బోనస్ కోసం ఆన్లైన్ చేసుకోవాలని ఏవో బి. తారా దేవి బుధవారం కోరారు. ప్రభుత్వం జారీ చేసిన సూచనల మేరకు బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటి సోనా, డబ్ల్యూ జి యల్ 44(సిద్ధి ) కే ఎన్ ఎం 1638, కే ఎన్ ఎం 7715, జై శ్రీరామ్ రకాలు వరి సాగు చేసిన రైతులు ఆన్లైన్ చేసుకోవాలని కోరారు. విత్తనాలు కొనుగోలు చేసిన షాప్ కి వెళ్లి రసీదు చూపి వారితో రైతులు ఆన్లైన్ చేసుకోవాలని కోరారు. ఆన్లైన్ చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ఇచ్చే బోనస్ వర్తిస్తుందని తెలిపారు. కొందరు రైతులు సొంత వడ్లనే వేసుకున్నా వారు, ఇతర రైతుల వద్ద కొనుగోలు చేసిన వారు, బయట జిల్లాల్లో కొనుగోలు చేసిన వారు, కె వి కె ల వద్ద కొనుగోలు చేసిన వారు, విత్తన షాప్ ల వద్ద కాకుం డా ఇంకా ఎక్కడైనా కొనుగోలు చేసిన రైతులు, బిల్ లేకుండా ఇంకా ఎక్కడై నా పైన తెలిపిన 7 రకాలు వేసిన వారు మాత్రమే సెల్ఫ్ డిక్లరేషన్ 100 రూపాయలు బాండ్ పేపర్ మీద రాసి, పాసుబుక్, ఆధార్ కార్డు జత పరిచి ఏఈఓ లకు అందజేస్తే వారు ఆన్లైన్ చేస్తారు అన్నారు. మండలం లో వరి పంట 7 రకాలుసాగు చేసిన రైతులు గురువారం లోగా ఆన్లైన్ చేసుకోవాలని కోరారు. రైతులకు బిల్ ఉంటే 100 బాండ్ పేపర్ అవసరం లేదని, కొనుగోలు చేసిన డీలర్ వారివి ఆన్లైన్ చేస్తారని తెలిపారు. బిల్ లేని వారివి మాత్రమే ఏ ఈ ఓ లు ఆన్లైన్ చేస్తారని ఆమె తెలిపారు.






# ఈరోజు సిపిఎం వైరా డివిజన్ విస్తృత సమావేశం

*వైరా టౌన్ సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త)*

సిపిఎం వైరా డివిజన్ స్థాయి విస్తృత సమావేశం సెప్టెంబర్ ఈరోజు న ఉదయం 10 గంటలకు వైరాలో మిట్టపల్లి గార్డెన్‌లో జరుగుతుందని, సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. ఈ విస్తృత సమావేశానికి పార్టీ శాఖ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, డివిజన్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు అందరూ తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుతో పాటు జిల్లా నాయకులు పాల్గొంటారు ఆహ్వానితులందరూ సమావేశానికి సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# బర్లగూడెం లో పశువులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు

### రైతులు పశువులకు సమ తుల్యమైన పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి

### కామేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగులు

*కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామం లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధుల గుర్తింపు, పరీక్షలపై ప్రత్యేక శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, రైతులకు పశువుల ఆరోగ్యం, పునరుత్పత్తి సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కామేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ జి. నాగులు మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే గర్భధారణ శాతం పెరగడంతో పాటు, పశువు ల పునరుత్పత్తి సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పశువులకు సమతుల్యమైన పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని రైతులకు సూచించారు. వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స చేయించడం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి, పాల ఉత్పత్తి పెరగడంతో పాటు రైతులకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని పేర్కొ న్నారు. శిబిరంలో పశువులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, రైతులకు తగిన వైద్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ వో ఎన్.వెంకటేశ్వర్లు, గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేష్ పాల్గొనగా, గోపాల మిత్రులు నాగు, లక్ష్మయ్య, ధర్మ శిబిరం నిర్వహణలో సహకరించారు.




# ముచ్చర్ల లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

*కామేపల్లి, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త) :*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో లబ్ధిదారులకు బుధవారంస్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. స్థానిక డీలర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సర్పంచ్‌జాటోత్ జాయ్ లూసి, ఉప సర్పంచ్ ఉమా, జి పి ఓ శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శి పి. అనురాధ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ను అవమాన పరుస్తున్న కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు తో నిరసన తెలుపిన డాక్టర్ మట్టా

సత్తుపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణం వద్ద ఎమ్మెల్సీ తాత మధు అసెంబ్లీ స్పీకర్ దళిత నేత గడ్డం ప్రసాద్ ని అవమానపరిచిన ఘటన పట్ల తెలంగాణ రాష్ట్ర దళిత సంఘాలు నిరసనతెలుపుతూ బిఆర్ఎస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటి వద్ద వేలాదిమందిగా దళిత సంఘ నాయకులు పాల్గొని నిరసన తెలుపగా, వారు వెళ్ళిన వెంటనే తెలంగాణ రాష్ట్ర యావత్తు దళితప్రజలనుఅవమానపరుస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పసుపు నీళ్లతో ఆ ప్రాంతాన్ని శుద్ధి చేయడం పట్లరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తీవ్రంగా ఖండించారు. సత్తుపల్లి పట్టణంలోని బుధవారండాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,



మైనారిటీ, ఓసి, సంఘాలు, ప్రజలు, విద్యార్థులు, ఎన్ ఎస్ యు ఐ, విభాగం, కార్యకర్తలతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పూలమాల వేసి నిరసనతెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ , కేటీఆర్ , హరీష్ రావు , తాతా మధు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దళితులు పట్ల వారు చూపిస్తున్న వివక్షను ఈ సందర్భంగా డాక్టర్ దయానంద్ ప్రజలకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర దళిత ప్రజలు నడిచిన ప్రాంతాన్ని పసుపు నీళ్లతో కడగటం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షుడుగాది చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల పాష, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, మట్ట దేవజ్యోతి, ఇరువాడ అపర్ణ నాగభూషణం, బండారు శరత్, మందుపాటి ప్రభాకర్ రెడ్డి, సత్తుపల్లి కోఆప్షన్ సభ్యులు, ఫయాజ్ అలీ, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, బొంతు వేణు, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు అరవపల్లి సందీప్ గౌడ్, అన్ని గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా కమిటీ, కాంగ్రెస్ నియోజకవర్గం కమిటీ, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.




# ఎంబీబీఎస్ సీట్ సాధించిన బేతుపల్లి యువకుడు

## అభినందించిన సర్పంచ్ అమ్ములు

సత్తుపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కృషి పట్టుదలతో ఎంబీబీఎస్ ప్రవేశానికి ప్రయత్నించి చివరకు కరీంనగర్ ప్రభుత్వ వైద్యశాలలో సీటు సంపాదించి తన అనుకున్న కల సాకారం చేసుకున్న మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన జస్వంత్ కుమార్ ను గ్రామ సర్పంచి దొడ్డ రాజేంద్రప్రసాద్ ( అమ్ములు) ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఆర్థిక సహాయం చేసి ఎంతో మందికి నీ ద్వారా సేవ చేయాలని కోరుతూమా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని జస్వంత్ కుమార్ కు బేతుపల్లి గ్రామ సర్పంచ్ దొడ్డ రాజేంద్ర ప్రసాద్ (అమ్ములు) కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శివా. వేణు గంగాజి లు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



# కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు పై పోలీసులకు బీఆర్ఎస్ ఫిర్యాదు

సత్తుపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్ల శంకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సత్తుపల్లి బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా



వీరోచితంగా పోరాడి రాష్ట్రాన్ని సాధించిపెట్టిన కేసీఆర్‌ను అసభ్య పదజాలంతోదూషించడంతో పాటు ఆయన చావు కోరుకున్నారని ఆరోపిస్తూ సత్తుపల్లి బీఆర్ఎస్ నాయకులు సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి కు బుధవారం ఎమ్మెల్యే వీర్ల శంకర్‌పై ఫిర్యాదు చేశారు. వెంటనే శంకర్‌ను అరెస్ట్ చేసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. ఎల్లకాలం అధికారం మీది కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేస్తూ.. ఈ అరాచక పాలనకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేష్, ఆ పార్టీ నాయకులు ఎస్ హరికృష్ణ రెడ్డి, వల్లభనేని పవన్, షేక్ చాంద్ పాషా, మోదుగు పుల్లారావు, అమరవారపు కృష్ణారావు, ఎస్కె రఫీ, పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం బీజేపీ మహాధర్నా

## నేడు కలెక్టరేట్ ముందు ధర్నా బిజెపి అధికార ప్రతినిధి నంబూరి

సత్తుపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం 9:30 గంటలకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు తెలిపారు. బుధవారం నియోజకవర్గకార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు భానోత్ విజయ్‌ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నంబూరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నంబూరి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా ఈ మహా ధర్నాలో ఖమ్మం జిల్లా బీజేపీ శ్రేణులు, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలోపాల్గొనిమహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌నుఅవమానకరంగా దూషించిన ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని, శాసనసభ గౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే బీజేపీ ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడంప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. అరెస్టులతో బీజేపీ ఉద్యమాలను ఆపలేరుబీజేపీ ఎమ్మెల్యేల గొంతును నొక్కలేరు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే ఊరుకోము, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం మరింత ఉధృతం చేస్తాం అనినంబూరిరామలింగేశ్వరరావు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరణి వీరంరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా శివ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చీకటి వసంతరావు, పట్టణ కార్యదర్శి సాయి చందర్ సీనియర్ నాయకులు ఆచంట సుబ్రహ్మణ్యం, ప్రముఖ దంత వైద్యులు నూతుల కంటి పెద్దిరాజు, బట్టి శివ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఈపీ ఆపరేటర్లకు ప్లే డే బకాయిలు చెల్లించాలి

## నెలలు గడుస్తున్నా జమ కాని జీతభత్యాలు

## ఏఐటీయూసీ డిమాండ్

సత్తుపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

సంస్థ అవసరాల కోసం ఫిబ్రవరి 1న విధులు నిర్వహించిన 61 మంది ఈపీ ఆపరేటర్లకు రావాల్సిన ప్లే డే జీతభత్యాలను తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ సత్తుపల్లి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సత్తుపల్లి, జేవిఆర్ ఓసి మేనేజర్ బెజ్జంకి.రాజేశ్వర్ రావు కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈపీ ఆపరేటర్ల సమ్మె నేపథ్యంలో సత్తుపల్లి జే వి ఆర్ లో ఓ సి లో నాలుగు మస్టర్లు అందుబాటులోలేకపోవడంతో ఒకటే ఫిబ్రవరి2026న ప్లే డే విధులకు సాధారణ అర్హత లేకపోయినప్పటికీ, యాజమాన్యం ప్రత్యేక నోటు జారీ చేసి 61 మంది ఈపీ ఆపరేటర్లతో విధులు నిర్వహింపజేసిందని సుధాకర్ తెలిపారు. సంస్థ ఉత్పత్తి, నిర్వహణ అవసరాలను దృష్టిలో



ఉంచుకుని కార్మికులు విధులకు హాజరై తమ బాధ్యతలు నిర్వర్తించారని పేర్కొన్నారు. విధులు నిర్వహించి నెలలు గడుస్తున్నా, వారికి చెల్లించాల్సిన ప్లే డే జీతభత్యాలు ఇప్పటివరకు చెల్లించకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం ప్రత్యేకంగా విధులు నిర్వహించాలని ఆదేశించి, ఆ మేరకు కార్మికులు పనిచేసినప్పుడు వారికి రావాల్సిన చట్టబద్ధమైన జీతభత్యాలను చెల్లించడంలో జాప్యం చేయడం సరికాదన్నారు. దీనివల్ల సంబంధిత 61 మంది కార్మికులు ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే సంబంధిత రికార్డులను పరిశీలించి, ఒకటే ఫిబ్రవరి2026న విధులు నిర్వహించిన 61 మంది ఈపీ ఆపరేటర్లకు రావాల్సిన ప్లే డే జీతభత్యాలను లెక్కించి వారి ఖాతాల్లో జమ చేయాలని ఏఐటీయూసీ తరఫునడిమాండ్చేశారు. కార్మికుల సమస్యను సానుకూలంగా పరిశీలించి పరిష్కరించడంలో యాజమాన్యం చొరవ చూపాలనికోరారు. బకాయిల చెల్లింపుపై వెంటనే చర్యలు తీసుకోకపోతే కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తదుపరి కార్యాచరణ ప్రకటించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సుధాకర్హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ దార బీమయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సూర్యప్రకాష్, బుగ్గ సుధాకర్, వీరభద్రు, తిరుపతి, గంజా వెంకటేశ్వర్లు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జీఎం కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు

సత్తుపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాల్నయ లో పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి (తెలంగాణ భాషా దినోత్సవం) వేడుకలను అత్యంత వైభవంగా బుధవారం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటా చారి ముఖ్య అతిథిగా హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు. కాలోజీ నారాయణరావు స్మారకార్థంఅక్షరాలను ఆయుధాలుగా మలిసి తెలంగాణ భాషా సంస్కృతులను ఆత్మ గౌరవానికి ఆయన చేసిన సేవలను పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అన్న ఆయన స్ఫూర్తిదాయక సందేశాన్ని గుర్తు చేసుకుంటూ అందరూ ఆయన ఆశయాలు బాటలో పయనించాలని జనరల్ మేనేజర్ వెంకటాచారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాసరావు, ఏరియా ఇంజనీర్ సోమశేఖర్, కిష్టారం ప్రాజెక్ట అధికారి సునీల్ వర్మ, జె.వి.ఆర్ ,కిష్టారం, ఎస్ఓఎంలు బి రాజేశ్వరరావు, బుడగం రామకృష్ణ, ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, ఏఐటిసి బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, వెల్ఫేర్ అధికారి దార కావ్య, వివిధ విభాగాల అధిపతులు హెచ్వోడీసీ అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# మిడ్డి మీల్స్ తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ : బి.నాగేశ్వరరావు

**తిరుమలాయపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 9**

తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మిడ్డి మీల్స్ మెనూ ప్రకారంగా పెడుతున్నారా లేదా పౌష్టికాహారాన్ని పిల్లలకు సక్రమంగా అందిస్తున్నారా లేదా అనే విషయంపై తిరుమలాయపాలెం మండల స్పెషల్ ఆఫీసర్ బి నాగేశ్వరరావు అకస్మాత్తుగా తనిఖీ చేశారు మధ్యాహ్న సమయంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టే సమయంలో అకస్మాత్తుగా పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పిల్లలకు సక్రమంగా మెనూ ప్రకారం గా అందిస్తున్నారా అని స్వయంగా వంటశాల వద్దకు వచ్చి పిల్లలతో ముచ్చటిస్తూ పిల్లలని అడిగి తెలుసుకున్నారు ఈ క్రమంలో పిల్లలకు వారంలో మూడు రోజులు కోడిగుడ్లు పెట్టాలని మెనూలో ఉండగా మాకు



మాత్రం వారంలో రెండు గుడ్లు మాత్రమే వేస్తున్నారని స్పెషల్ ఆఫీసర్ కి పిల్లలు తెలియపరిచారు వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని పిలిచి అక్కడ వంటశాలలో పనిచేస్తున్న వారిని అడగగా గుడ్లు సరైన సమయానికి అందకపోవడం వలన ఒక్కోసారి వేయలేకపోతున్నామని వారు స్పెషల్ ఆఫీసర్ కి తెలిపారు మేము గత 27 సంవత్సరాల నుండి మిడ్డిమీల్స్ వండి పిల్లలకు మంచిగానే పెడుతున్నామని తెలిపారు అలా స్పందించిన స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు మరో సారి ఇలా చేస్తే మిమ్మల్ని వెంటనే పనిలో నుంచి తీసి వేరే వారిని నియమిస్తామని వారికి గట్టిగా చెప్పారు ఈ క్రమంలో వారు కూడా మరోసారి అలా జరగకుండా చూసుకుంటామని బదులిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ స్పెషల్ ఆఫీసర్ తో అక్కడే పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు




# విద్యుత్ సమస్య లపై రైతులు పోరాడాలి

## రైతు సంఘం పాలేరు డివిజన్ సభ్యులు

## ఎడ్ల తిరపతిరావు పిలుపు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**



రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్య లపై రైతాంగం పోరాడాలని రైతు సంఘం పాలేరు డివిజన్ సభ్యులు ఎడ్ల తిరపతిరావు పిలుపు ఇచ్చారు. బుధవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఎడ్ల తిరపతిరావు మాట్లాడుతూవిద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం 24 గంటల పాటు కరెంటు సరఫరా చేస్తామని రైతులకు హామీ ఇచ్చారని ఆయన చెప్పారు. కానీ ప్రభుత్వం 18 గంటలకు మాత్రమే పరిమితి చేసిందని చెప్పారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కనీసం 10 గంటలు కూడా రైతుల పంట పొలాలకు విద్యుత్ సరఫరా చేయలేకపోతుందని ఆయన విమర్శించారు. పాలేరు నియోజకవర్గం పక్కన ఉన్న మధిర నియోజకవర్గం పరిధి లోని ముదిగొండ మండలంలో 24 గంటల పాటు కరెంటు సరఫరా చేస్తున్నారని చెప్పారు. కానీ, పాలేరు నియోజకవర్గం లోని రైతుల పంట పొలాలకు 24 గంటల పాటు కరెంటు సరఫరా ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ విషయమే విద్యుత్ అధికారులను అడిగితే టెక్నికల్ ప్రాబ్లమ్స్ అని తప్పించుకుంటున్నారని ఆయన చెప్పారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేవంటలు ఎండిపోతున్నాయని ఆయన చెప్పారు. పంటలకు విద్యుత్ సరఫరా చేయడం విషయంలో విద్యుత్ అధికారులు ఎటువంటి వివక్షత, పక్షపాతం లేకుండా సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ అధికారులు ప్రతిరోజు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని లేని పక్షంలో ఈనెల 10వ తేదీ నేలకొండపల్లి విద్యుత్ అధికారి ఆఫీసు కార్యాలయమును ముట్టడించి ధర్నా ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ ఆందోళనలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థి అకస్మిక మృతి

**తిరుమలాయపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 9**



తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి వివరాల్లోకి వెళితే సలిగంటి హరీష్ , ప్రియాంకలకు ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు పుట్టుకతో వికలాంగుడు కాగా పెద్ద కుమారుడు సలిగంటి సాత్విక్ గత మూడు సంవత్సరాల క్రితం బీసీ గురుకుల పాఠశాల ఖమ్మం పట్టణం లోని రఘునాధపాలెం లో సీటు సంపాదించుకొని ప్రస్తుతం 8 వ తరగతి చదువుచున్నాడు. రోజు లాగానే బుధవారం ఉదయం పూట పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలను లేపి కాసేపు మార్నింగ్ వాక్ చేయించే క్రమంలో సలిగంటి సాత్విక్ (13)సంవత్సరాలు 8 వ తరగతి విద్యార్థి అక్కడికక్కడే కుప్పకూలి పడిపోయినాడని చుట్టు ప్రక్కల నడుస్తున్న పిల్లలు టీచర్ కి కబురు పెట్టగా అక్కడి నుండి ఆసుపత్రికి తరలించారు ఆసుపత్రి వైద్యులు పరిశీలించి అప్పటికే సాత్విక్ చనిపోయాడని నిర్ధారించారు విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు రోదిస్తూ సాత్విక్ వద్దకు వెళ్లి చూడగా కుమారుడు శవమై విగతజీవిగా కనిపించడంతో మంచిగా చదువుతున్న కుమారుడు మాకు అండగా ఉంటాడని అనుకుంటే ఇలా చనిపోయాడని రోదిస్తున్న తీరును చూసి గ్రామ ప్రజలు కలత చెందుతున్నారు కాకరవాయి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. కాగా విషయం తెలిసిన ఖమ్మం రఘునాధపాలెం పోలీసులు సాత్విక్ చనిపోయిన ఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకొని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు బంధువుల సహకారంతో సాత్విక్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అనంతరం బంధువులకు అప్పజెప్పారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇందిరమ్మ ఇళ్లపై విచారణ చేపట్టిన డీపీఓ వినోద్ కుమార్

**తల్లాడ, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):**



తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల జాబితా గురించి జిల్లా పంచాయతీరాజ్ అధికారి వినోద్ కుమార్ బుధవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనల ప్రకారం అర్హులైన వారికి కేటాయించడంతో ఈ మేరకు సంతృప్తి వ్యక్తం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కూడా అర్హులైన వారికి ఇల్లు ఇవ్వాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు. గ్రామంలో అధికంగా పూరి గుడిసెలు ఉన్నందునా సాధ్యమైనంత మేరకు ఎంపిక చేయాలని, లేనిపక్షంలో లాటరీ ద్వారా లబ్ధిదారులు ఎంపిక చేసే వీలు చూసుకుని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ పి ఒ రాంబాబు, కల్లూరు డిఆర్డిఓ విజయలక్ష్మి , హౌసింగ్ డిప్యూటీ ఇంజనీర్ అగ్రామ్, ఎంపీడీవో శ్రీధర్ రాజు, ఎంపిఓ శ్రీహరి, సర్పంచ్ గొల్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ ఆస్మా, సెక్రటరీ వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు దావీదు, రాచబంటి వంశీ, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నాయకులు పొన్నం కృష్ణయ్య పాల్గొన్నారు.

# యూరియా పంపిణీలో కూడా రాజకీయాలా

## సొసైటీ చైర్మన్ దిరిశాల

**తల్లాడ సెప్టెంబర్ 9 ప్రభాత వార్త**



తమ స్వార్ధ రాజకీయాల కోసం కలకోడిమ సొసైటీ వద్ద యూరియా కోసం రైతులు పడిగాపులు అంటూ సోషల్ మీడియాలో మరియు న్యూస్ పేపర్లో తప్పుడు ప్రచారం చేయటం సిగ్గుచేటు అని కలకోడిమా సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు అన్నారు. సోమవారం స్థానిక సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ సోమవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ముగ్గురు సొసైటీ సిబ్బంది 115 మంది రైతులకు 620 యూరియా బస్తాలను పంపిణీ చేసి, విరామ సమయంలో భోజనానికి వెళ్లి 1.20 నిమిషాలకు తిరిగి వచ్చేసరికి కొంతమంది కావాలనే రాజకీయ దురుద్దేశంతో ఫోటోలు తీసి తప్పుడు ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. మంగళవారం మొత్తం 179 మంది రైతులకు 1046 యూరియా బస్తాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.అంతేకాకుండా సొసైటీ లో సీసీ కెమెరా సౌకర్యం ఉందని,ఎవరికైనా తన వివరణ పై అనుమానం ఉంటే సిసి ఫుటేజ్ చెక్ చేసుకోవచ్చు అని బహిరంగ సవాల్ విసిరారు. రైతుల విషయంలో ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన ఈ సందర్భంగా కలకోడిమా సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు హెచ్చరించారు.

# ఉద్యోగ ,ఉపాధ్యాయుల పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## జే ఏ సి మహాధర్నా కు సంపూర్ణ మద్దతు

## మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

**కల్లూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**



ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్ల అపరిస్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని టిజేఏసి ఆధ్వర్యంలో నేడు నిర్వహించే చలో హైదరాబాద్ మహాధర్నా కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రకటించారు. ముఖ్యంగా మూడు సంవత్సరాలు గా పెండింగ్ ఉన్నటువంటి రెండో పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్నటువంటి ఎం డి.ఏ లను విడుదల చేయాలని, ఏదైతే ఉద్యోగ ఉపాధ్యాయులకు బకాయిలు ఉన్నాయో అలాగే పెన్షనర్లకు బకాయిలు ఉన్నాయో వాటిని వెంటనే రిలీజ్ చేయాలని, అదేవిధంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆరు నెలల కాలంలో రెండో పియర్సిని విడుదల చేస్తానని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆనాడు హామీ ఇచ్చారు హామీ మేరకు ఇంతవరకు ఏమి ఇవ్వలేదన్నారు. పాత పెన్షన్ విధానాన్ని విడుదల చేయాలని అదే విధంగా ఏదైతే ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్స్ సమస్యలు ఉన్నాయో వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నట్లు సండ్ర ప్రకటించారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అమలు చేయాలని నేలకొండపల్లి మండలం స్పెషల్ ఆఫీసర్, జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి రవిబాబు ఆదేశించారు. బుధవారంబోదులబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయనఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య ఎంత, మధ్యాహ్నం భోజనం వాటి వివరాలు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులకు సక్రమంగా అందే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పాఠశాల హెడ్మాస్టర్ ని ఆదేశించారు. అలాగే,పాఠశాలకు అందజేసిన షూస్ ను స్థానిక మండల అభివృద్ధి అధికారి యం. యర్రయ్యతో కలిసి ఆయన పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు, ఎంపిఓ ఎం.శ్రీనివాసరావు, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వైద్య విధాన పరిషత్‌లో ఉద్యోగాల దందా?

**ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలకు రూ.2 లక్షల వరకు వసూలు?**

**చెప్పే ఉద్యోగ ఒకటి .. రిక్రూట్‌మెంట్ మరో ఉద్యోగానికి!**

**రూ.25 వేల వేతనం అని చెప్పి రూ.12 వేలే చెల్లిస్తున్నారనే ఆరోపణలు**

**సొమ్ము చెల్లించిన బాధితుల ఆగ్రహం..!!**

**విషయం బయటకు రాకుండా డబ్బుల తిరిగి చెల్లింపు?**

**ఈ బడా దందా వెనుక ఉన్న 'బాబు' ఎవరు?**

**నిబంధనలకు విరుద్ధంగా నియామకాలపై ఆరోపణలు..!!**

**రూ.లక్షల్లో అక్రమ సంపాదన?**

**ఉన్నతాధికారులు, విజిలెన్స్ సమగ్ర విచారణ జరిపి నిజాలు నిగ్గుతేల్చాలంటున నిరుద్యోగులు**

ఇల్లందు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య విధాన పరిషత్ పరిధిలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాల నియామక ప్రక్రియపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అర్హత, నిబంధనల ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉండగా.. కొంతమంది వ్యక్తులు ఉద్యోగాలకు రేట్లు నిర్ణయించి నిరుద్యోగుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో ఉద్యోగానికి రూ.2 లక్షల వరకు వసూలు చేస్తున్నారనే ప్రచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.




ఈ బడా దందా వెనుక ఉన్న 'బాబు' ఎవరు?
నిరుద్యోగుల ఆవేదన - ఉన్నతాధికారులు, విజిలెన్స్ సమగ్ర విచారణ జరపాలి.

### చెప్పిన ఉద్యోగం ఒకటి. నియామకం మరో ఉద్యోగానికి?

ఉద్యోగం ఇప్పిస్తామంటూ ముందుగా ఒక పోస్టు పేరును చెప్పి, చివరకు మరో విభాగంలో లేదా మరో పోస్టులో నియమిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తమకు హామీ ఇచ్చిన ఉద్యోగం కాకుండా వేరే ఉద్యోగంలో నియమించడంపై కొందరు అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయని సమాచారం. దీంతో డబ్బులు చెల్లించిన నిరుద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

### చెప్పిన వేతనం రూ.25 వేల.. చెల్లిపు .. రూ.12 వేలే..?

ఉద్యోగంలో చేరే సమయంలో నెలకు రూ.25 వేల వరకు వేతనం ఉంటుందని చెప్పి, వాస్తవంగా రూ.12 వేల వరకు మాత్రమే చెల్లిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వేతనం, ఉద్యోగ హోదా, నియామక నిబంధనలపై స్పష్టత లేకపోవడంతో ఉద్యోగులు అన్యాయానికి గురవుతున్నారని పలువురు పేర్కొంటున్నారు.

### డబ్బులు చెల్లించిన బాధితుల ఆగ్రహం

ఉద్యోగం కోసం డబ్బులు చెల్లించి, అనంతరం హామీ మేరకు నియామకం జరగకపోవడంతో కొందరు బాధితులు సంబంధిత వ్యక్తులను నిలదీసినట్లు ఆరోపణలు ఉన్నాయి. విషయం బయటకు వెళ్లకుండా ఉండేందుకు డబ్బులు తిరిగి చెల్లించి వ్యవహారాన్ని సద్దుమణిగించే ప్రయత్నాలు జరిగినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించిన పూర్తి వాస్తవాలు అధికారిక, విజిలెన్స్ విచారణలోనే తేలాల్సి ఉంది.

### 'బాబు' ఎవరు? ఈ మొత్తం వ్యవహారం వెనుక అసలు సూత్రధారి ఎవరు?

నియామక ప్రక్రియపై ప్రభావం చూపుతున్న వ్యక్తులు ఎవరు? ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి వసూలు చేస్తున్న సొమ్ము ఎవరికి చేరుతోంది? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కొంతమంది మధ్యవర్తులు, సంబంధిత వ్యక్తుల పేర్లు స్థానికంగా వినిపిస్తున్నప్పటికీ.. వాటిని అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది.

### అర్హత ఉన్నా.. డబ్బులు కట్టలేక ఉద్యోగాలకు దూరం..

ప్రభుత్వ ఉద్యోగం కోసం సంవత్సరాలుగా చదువుకుని పోటీ పడుతున్న నిరుద్యోగులు.. ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న అభ్యర్థులకు పారదర్శకంగా అవకాశం కల్పించాల్సి ఉండగా, డబ్బులు చెల్లించిన వారికే ఉద్యోగాలు కట్టబెడుతున్నారనే ఆరోపణలు నిజమైతే ఇది తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని నిరుద్యోగులు అంటున్నారు.

### విజిలెన్స్ చేత విచారణ చేయించాలి

వైద్య విధాన పరిషత్ పరిధిలో ఇటీవల జరిగిన ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ నియామకాలపై ఉన్నతాధికారులు, విజిలెన్స్ సమగ్ర విచారణ చేపట్టాలని నిరుద్యోగులు కోరుతున్నారు. నియామక ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్లు, అర్హతలు, మెరిట్ జాబితాలు, ఎంపికైన అభ్యర్థుల వివరాలు, వేతన చెల్లింపులు, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల వ్యవహారాలను క్షుణ్ణంగా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ఉద్యోగాల పేరుతో ఎవరైనా నిరుద్యోగుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు ఆధారాలు లభిస్తే.. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అమాయక నిరుద్యోగుల ఆశలను ఆసరాగా చేసుకుని ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికారులు, ఇన్సూరెన్స్ తక్షణమే స్పందించి నిజానిజాలను నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిజమా? లేక అపోహలా? వైద్య విధాన పరిషత్ ఉన్నతాధికారులు, విజిలెన్స్ విచారణకు ఆదేశించి నియామక ప్రక్రియను పారదర్శకంగా పరిశీలిస్తేనే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. బాధితులు తమ వద్ద ఉన్న ఆధారాలతో అధికారులకు ఫిర్యాదు చేస్తే.. ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు వ్యక్తులు, అక్రమ వసూళ్లకు సంబంధించిన వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**మూడు సంవత్సరాల జిల్లా పర్యాటక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి**

**పీఎం సేతు, ప్రగతి పోర్టల్‌పై సమగ్ర వివరాలు విశ్లేషించాలి**

**పర్యాటక అభివృద్ధి, జ్ఞాన భారతం మిషన్‌పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొ జిల్లా కలెక్టర్**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 09: (ప్రభాతవార్త)

జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎ. వాణి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ లతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి 142 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళిక, ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించడం, ప్రభుత్వ భూములతో ల్యాండ్ బ్యాంక్ గుర్తింపు, పీపీపీ



విధానంలో పర్యాటక ప్రాజెక్టులు, మూడు సంవత్సరాల జిల్లా పర్యాటక కార్యాచరణ ప్రణాళిక, జ్ఞాన భారతం మిషన్, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడంతో పాటు, పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో గుర్తించిన వీకెండ్ గేట్‌వే పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, మౌళిక వసతులు, రహదారులు, తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత, సమాచార కేంద్రాలు, తదితర సౌకర్యాలను కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు ప్రత్యేకమైన పర్యాటక సామర్థ్యాన్ని గుర్తించి మూడు సంవత్సరాల జిల్లా పర్యాటక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాధాన్యత కలిగిన పర్యాటక ప్రాంతాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, అవసరమైన మౌళిక వసతులు, పెట్టుబడి అవకాశాలు, పర్యాటక ప్రచారం తదితర అంశాలను స్పష్టమైన కాల పరిమితులతో పొందుపరచాలని తెలిపారు. జ్ఞాన భారతం మిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అందుబాటులో ఉన్న ప్రాచీన గ్రంథాలు, మాన్యుస్క్రిప్టులను గుర్తించాలని ఆదేశించారు. పర్యాటక అభివృద్ధితో పాటు నైపుణ్యాభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఐటీ ఐ కళాశాల ప్రిన్సిపాల్, ఇతర స్కిల్లింగ్ సంస్థల ఇన్‌చార్జ్‌లు, డీఆర్‌డీఏ అధికారులు కలిసి పీఎం సేతు, ప్రగతి పోర్టల్‌కు సంబంధించిన వివరాలను సమగ్రంగా విశ్లేషించాలని ఆదేశించారు. ఆయా పోర్టళ్లలో అందుబాటులో ఉన్న అవకాశాలు, నైపుణ్య శిక్షణకు సంబంధించిన కార్యక్రమాలు, జిల్లాకు ఉపయోగపడే అంశాలను గుర్తించి నివేదిక అందించాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో స్థానిక యువతకు గైడ్‌లు, హాస్పిటాలిటీ, ఫుడ్ సర్వీసెస్, టూరిజం సంబంధిత ఇతర నైపుణ్యాల్లో శిక్షణ అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యువతను పర్యాటక రంగంతో అనుసంధానం చేసేందుకు యూత్ టూరిజం క్లబ్‌లను ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాకు ప్రత్యేకమైన పర్యాటక గుర్తింపు, బ్రాండింగ్‌ను అభివృద్ధి చేసి, విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం శాఖల మధ్య సమన్వయం పెంచాలని, ప్రతి అంశంపై స్పష్టమైన బాధ్యతలు అప్పగించి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమీక్షలో జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ కొరడా!

**12 రెస్టారెంట్లలో తనిఖీలు.. 7 ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు**

**38 కిలోల నాసిరకం ఆహార పదార్థాలు డిస్కార్డ్**

**15 రోజుల్లో లోపాలు సరిచేసుకోవాలని ఆదేశం**

భద్రాచలం క్రైమ్, సెప్టెంబర్ 9(ప్రభాతవార్త)




భద్రాచలంలో రెస్టారెంట్లపై ఆహార భద్రతా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఈ. శరత్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 12 రెస్టారెం ట్లను తనిఖీ చేశారు. ఆహార భద్రతా నిబంధనలు పాటించని ఏడు రెస్టా రెంట్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. తనిఖీల సందర్భంగా నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలకు అనుగుణంగా లేని 15 కిలోల గ్రేవీ, 20 కిలోల మాంసం, 3 కిలోల మసాలా పేస్ట్‌ను గుర్తించి మొత్తం 38 కిలోల ఆహార పదార్థాలను డిస్కార్డ్ చేశారు. నిబంధనల ఉల్లంఘనలను సరిదిద్దుకునేందుకు సంబంధిత రెస్టారెంట్ల యాజమాన్యాలకు 15 రోజుల గడువు విధించారు. ఆహార పదార్థాలను సురక్షితంగా నిల్వ చేయడం, వంట ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం, నాణ్యమైన ముడి పదార్థాలను వినియోగించడం, ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఆహార భద్రతా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# మట్టి ప్రతిమలను ప్రతిష్టిద్దాం..

### పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.
### భక్తితో పాటు ప్రకృతి పరిరక్షణకు..
### ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి.
### ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు స్వస్తి..
### మట్టి గణపతులకే ప్రాధాన్యం ఇవ్వాలని..
### పర్యావరణ ప్రేమికులు పిలుపు.

ఏన్కూరు,సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :

వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధలతో.. నిర్వహించడంతో పాటు..పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్య త వహించాలని పర్యావరణ ప్రేమికులు..సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.గణనాథుడి నవరాత్రి ఉత్స వాలు.. ఆనందాన్ని పంచుతున్నప్పటికీ..నిమజ్జనం అనంతరం నీటి వనరులు..కాలుష్యాన్ని గురికాకుండా జాగ్రత్తలు తీసు కోవాల్సి న అవసరం ఉందని సూచిస్తున్నారు.ఏటా వినాయక చవితి సందర్భంగా పెద్ద సంఖ్యలో గణపతి విగ్రహాల ను ప్రతిష్టించి నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తుంది.అయితే పర్యావరణానికి హాని కలిగించని..మట్టి గణప తి ప్రతిమలను వినియోగించడం ద్వారా పండుగను భక్తిశ్రద్ధలతో..ప్రకృతికి అనుకూలంగా నిర్వహించవచ్చని సూచి స్తున్నారు.ప్రస్తుతం మార్కెట్లో ఆకృతులు..రంగులలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాలు అందుబా టులో ఉంటున్నాయి.వీటికి ఉపయోగించే కొన్ని రసాయన రంగులు..ఇతర పదార్థాలు నీటిలో త్వరగా కరగకపోవ డంతో నిమజ్జనం అనంతరం.. చెరువులు..చీ కుంటలు..కాలువలు..ఇతర నీటి వనరులపై ప్రభావం పడే అవకాశం ఉం దని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు.విగ్రహాల నిమజ్జనం కారణంగా..నీటిలో వ్యర్థాలు పేరుకుపోవడం..నీటి నాణ్యత దెబ్బ తినడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.దీంతో నీటి కాలుష్యం కారణం గా జలచరాలు..వృక్ష జలం..దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.మట్టి విగ్రహమే..ప్రకృతి మేలు..మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలు పర్యావరణహితమైనవని పర్యావరణ ప్రేమికులు చెబుతున్నారు.పర్యావరణ హితమైన విగ్రహాల వినియోగంపై ప్రజలలో అవగాహన పెంచాల్సి న అవసరం ఉందని పేర్కొంటున్నారు.

**మట్టి విగ్రహాలతో ఎన్నో ప్రయోజనాలు..**

మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలు ప్రకృతికి అనుకూలంగా ఉంటాయి.నిమజ్జనం అనంతరం మట్టి సహ జంగానే నీటిలో కలిసి పోవడంతో పర్యావరణం పై ప్రభావం తక్కువగా ఉంటుంది.అంతేకాకుండా మట్టి విగ్రహాలను తయారు చేసే స్థానిక కళాకారులు ప్రోత్స హించడం ద్వారా వారికి ఉపాధిఅవకాశాలు లభిస్తాయి.గ్రామీణ ప్రాంతాల లో సంప్రదాయంగా మట్టి బొమ్మలు..విగ్రహాలు తయారు చేసే కళాకారులకు వినాయక చవితి సమయంలో మంచి ఆదాయం లభించే అవకాశం ఉంటుంది.యువత..విద్యార్థులు ముందుకు రావాలి. పర్యావరణ పరిరక్షణలో..యువత..విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని సామాజిక కార్యకర్తలు పేర్కొంటున్నారు.పా ఠశాలలు..కళాశాలలో మట్టి విగ్రహాల తయారీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి..విద్యార్థులతో స్వయంగా మట్టి విగ్రహాలు తయారు చేయిస్తే..పర్యావరణ పరిరక్షణపై చిన్న వయసులోనే అవగాహన పెరుగుతుందని తెలి పారు.యువత సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని మట్టి గణపతి..పర్యావరణ పరిరక్షణపై విస్తృత ప్ర చారం నిర్వహించాలని కోరుతున్నారు.ఒక్కొక్క కుటుంబం మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించేలా చైతన్యం కల్పిస్తే సమా జంలో మంచి మార్పు తీసుకురావచ్చు అని పేర్కొంటున్నారు.

**పండుగలలో ప్లాస్టిక్ కు దూరంగా..**

వినాయక నవరాత్రుల సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మరిన్ని చర్యలు చేపట్టాలని పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు. ఉత్స వ ప్రాంగణాలలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం.. ప్లాస్టిక్ పూలు..అలంకరణ సామాగ్రికి బదులుగా..సహజ సిద్ధమైన పదార్థములను వినియోగించడం..శబ్ద కాలుష్యం నియంత్రించడం..నిమజ్జనం అనం తరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి..చర్యలకు ప్రజలు సహకరించాలని కోరుతున్నారు.అలాగే నిమజ్జ న కార్యక్రమాలను స్థానిక అధికారులు సూచించే విధంగా పర్యావరణ హితంగా నిర్వహించి నీటి వనరును కాపా డేందుకు ప్రతి ఒక్కరు సహకరించాల్సి న అవసరం ఉందని చెబుతున్నారు.

**భక్తితో పాటు బాధ్యత కూడా..**

"వినాయకుడిని పూజించడం అంటే..ప్రకృతిని గౌరవించడం కూడా" అని పలువురు పేర్కొంటున్నారు.పండుగను ఘనంగా నిర్వహించడమే కాకుండా భవిష్యత్తు తరాలకు..స్వచ్ఛమైన నీరు..స్వచ్ఛమైన గాలి..ఆరోగ్యకరమైన వా తావరణాన్ని అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. గణనాథుడి పూజలో ప్రకృతికి ఎంతో ప్రాధాన్యత ఉందని గుర్తుచేస్తూ.. ఈ ఏడాది ప్రతి కుటుంబం మట్టి వినాయక ప్రతిమను ప్రతిష్టించేందుకు ముందుకు రావాల ని పిలుపునిస్తున్నారు."మట్టి ప్రతిమ ను ప్రతిష్టిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం..నీటి వనరులను రక్షి ద్దాం..భవి ష్యత్తు తరాలకు..స్వ చ్ఛ మైన ప్రకృతిని అందిద్దాం.."అనే సందేశంతో ఈ ఏడాది వినాయక చవితిని పర్యావరణ హితంగా నిర్వహించేందుకు ప్రతి ఒకరు భాగస్వాములు కావాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.ఈ సందే శంతో ఈ ఏడాది వినాయక చవితిని పర్యావరణహిత వినాయక చవితిగా నిర్వహించేందుకు ప్రజలు..యువత.వి ద్యార్థులు..ఉత్స వ క మిటీ సభ్యులు..భాగస్వాములు కావాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.



# కాళోజీ బాటలో..
# తెలంగాణ భాషకు జేజేలు.

### మూల పోచారం ఆశ్రమ పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు.
### కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు..
### ప్రజల యాస..భాష..సంస్కృతికి విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చిన మహాకవి.

ఏన్కూరు,సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రజల యాస..భాష..సంస్కృతి..జీవన విధానాన్ని తన సాహిత్యం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన ప్ర జాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్స వ వేడుకలను మం డల పరిధిలోని మూలపోచారం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా ని ర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.నాగరాజు..డిప్యూటీ వార్డెన్ డీ.ఎస్.నా గేశ్వరరావు మాట్లాడుతూ..కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని..మాండలిక భాషను..సం స్కృతిని తన రచనల ద్వారా సమాజానికి పరిచయం చేసిన మహోన్నత కవి అని కొనియాడారు.ప్రజల భాషలోనే ప్రజల సమస్యలను..కష్టాలను..ఆకాంక్షలను తన కవిత్వంలో ప్రతిబింబించారని తెలిపారు."పుట్టుక నీది..చావు నీ ది..బ్రతుకంతా దేశానిది"అనే స్ఫూర్తిదాయక భావంతో కాళోజీ జీవితాంతం ప్రజల పక్షాన నిలిచారని పేర్కొన్నారు. అన్యాయం..అక్రమాలు..అసమానతలపై తన కలంతో పోరాడిన కాళోజీ జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నా రు.విద్యార్థులకు కాళోజీ సాహిత్యంపై అవగాహన..

**విద్యార్థులకు కాళోజీ నారాయణరావు జీవితం..**

ఆయన సాహిత్య ప్రస్థానం..తెలంగాణ ఉద్యమంలో పోషించిన పా త్ర తదితర అంశాలను ఉపాధ్యాయులు వివరించారు.విద్యార్థులు కాళోజీ రచనలు..కవితలు..సూక్తులను పఠిస్తూ ఆయనకు ఘన నివాళులర్పించారు.తెలంగాణ యాసలో మాట్లాడటంలో ఎలాంటి సంకోచం అవసరం లేదని..మా తృభాషతోపాటు తెలంగాణ భాషా వైవిధ్యాన్ని గౌరవించాల్సి న అవసరం ఉందని ఉపాధ్యాయులు సూచించారు.

యాస..భాష..సంస్కృతిని కాపాడాలి..

తెలంగాణ భాషకు ప్రత్యేకమైన యాస..పదజాలం..పలుకుబడి ఉన్నాయని..వాటిని భావితరాలకు అందించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఆధునిక కాలంలో ఇతర భాషల ప్రభావం పెరుగుతు న్న నేపథ్యంలో మాతృభాషను మరింతగా ప్రోత్స హించాల్సి న అవసరం ఉందన్నారు.విద్యార్థులు తమ దైనందిన జీవితంలో తెలుగు భాషను విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు. భాషను బతికించుకోవలసిన బాధ్యత తెలంగాణ భాషకు ప్రత్యేకమైన యాస..పదజాలం..సంస్కృతి ఉన్నాయని వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరు బా ధ్యత అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.విద్యార్థి తెలుగు భాష పై మక్కువ పెంచుకొని కాళోజీ వంటి మహనీయు ల సాహిత్యాన్ని చదవాలని సూచించారు.కాళోజీ ఆశయాల సాధనకు ప్రతిజ్ఞ.. విద్యార్థులు..ఉపాధ్యాయులు కలిసి కాళోజీ ఆశయాలను కొనసాగిస్తూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలని ప్ర తిజ్ఞ చేశారు.

**కాళోజీ సాహిత్యాన్ని అధ్యయనం చేసి..**

ఆయన చూపిన ప్రజా చైతన్య మార్గంలో ముందుకు సాగాల ని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శోభన్ నాయక్,బి.రవి,యం.చందర్ రా వు,పాయం శ్రీనివాస్,బి.సింగ్య, జే.నాగేశ్వరరావు,కే.శ్యామల,బి.శారదా బాయి,డి.ఉషశ్రీ, పాఠశాల విద్యార్థులు,నా లుగో తరగతి ఉద్యోగులు బి.కపుర్య,వీరు,సుజాత,పద్మ తదితరులు పాల్గొన్నారు.



# అధిక సాంద్రత పత్తి పంట సాగు ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఖమ్మం ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు

కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

కామేపల్లి మండల పరిధిలోని లింగాల, జాస్తిపల్లి,ముచ్చర్ల గ్రామాలలో ఖమ్మం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు జాతీయ ఆహార భద్రత పథకం కాపాస్ కాంతి అధిక పత్తి ఉత్పాదక పథకం




అధిక సాంద్రత,దగ్గర వరుసలలో పత్తి సాగుచేసిన ప్రదర్శన క్షేత్రాలను బుధవారం పరిశీలించారు.రైతులకు పలు సూచనలు చేశారు. అధిక సాంద్రత పత్తి సాగు ప్రయోజనాలను వివరించా రు.ఈ పద్ధతిలో సుమారు ఎకరాకు 3040 శాతం అధిక దిగుబడిని కూడా పొందే అవకాశ ముంటు ందని తెలిపారు. కాయలన్నీ ఒకేసారి పగిలి సాధారణం కంటే అదనంగా 3 నుండి 4 క్వింటాళ్ళ వర కు దిగుబడి వస్తుందని అన్నారు.యంత్రీకరణకు అనుకూలంగా ఉంటుంద న్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో పత్తి తీత ఖర్చులు పెరగడం వలన అధిక సాంద్రత పత్తి సాగు యంత్రీకరణకు అనుకూలం అన్నారు.పత్తి ఏరే యంత్రం ద్వారా ఒకే సారి పత్తి ఏరుకోవచ్చుని దాని వలన కూలీల కొరత ఖర్చులు చాలా వరకు తగ్గుతాయని తెలిపారు.పురుగుల తాకిడి నుండి రక్షణ లభిస్తుందన్నారు.ఒకే సారి పూత,కాయలు రావడం వలన పంట తొందరగా చేతకి వస్తుందని తద్వారా గులాబీ రంగు పురుగు తాకిడి నుండి బయటపడుతుందని అన్నారు.రెండవ పంటకు అవకాశం ఉంటుందని,డిసెంబర్ లో పంటను తీసేసి రెండవ పంటగా నీటి వసతి ఉన్నచోట ఆరుతడి పంటలను సాగు చేసుకొని సుస్థిర దిగుబడులు పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రైతులు ఎలమద్ది యాదగిరి,స్వర్ణ అనంతరామయ్య,ఏఈఓ లు కె.శ్రీకాంత్, జి.దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవ రాత్రి ఉత్సవాల్లో డీజే లకు అనుమతి లేదు

### ఆన్లైన్లో నమోదు చేసుకోవాలిసీఐ ఎన్ సాగర్

కారేపల్లి సెప్టెంబర్ 9 ప్రభాత వార్త

గణేష్ నవరాత్రి ఉత్స వాల్లో డీజే లకు ఎలాంటి అనుమతి లేదని తప్పనిసరిగా ఆన్లైన్లో మండపాలకు సంబంధించి ఆర్గనైజర్లు నమోదు చేసుకోవాలని కారేపల్లి రూరల్ సీఐ నునవత్ సాగర్ అన్నారు కారేపల్లి పోలీస్ స్టేషన్లో బుధవారం గణేష్ నవరాత్రి ఉత్స వాలకు సంబంధించి ఆర్గనైజర్లు డీజే ఓనర్స్ లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్స వాలు సజావుగా సాగేందుకు వీలుగా పోలీస్ సిబ్బందితో సహకరించాలని కోరారువినాయక మండపాల విగ్రహాల ఏర్పాటు కోసం నిర్వాహకులు తెలంగాణ పోలీస్ పోర్టల్లో వివరాలను నమోదు చేసి, దరఖాస్తును సంబంధిత పోలీస్ స్టేషన్లో సమర్పించాలని తెలిపారు.మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పండుగను పురస్కరించుకుని బహిరంగ ప్రదేశాల్లో వినాయక విగ్రహాలు ప్రతిష్టించదలచిన నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.అనుమతులు లేకుండా ఎక్కడైనా విగ్రహాలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా గణేష్ నిమజ్జనం, ఊరేగింపు సమయాల్లో ఎలాంటి డీజే సౌండ్ పరికరాలను ఉపయోగించడానికి వీల్లేదని, కేవలం పరిమితులకు లోబడిన సాంప్రదాయ సౌండ్ సిస్టమ్లను మాత్రమే వినియోగించాలని సూచించారు.నిబంధనలను ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టమ్ పరికరాలను సీజ్ చేయడంతో పాటు బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని పోలీసులు పేర్కొన్నారు. ఉత్స వాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మండల ప్రజలను కోరారు. ఈ సమావేశంలో కారేపల్లి ఎస్ఐ బైరు గోపి పాల్గొన్నారు.



## మద్యపాన నిషేధ తీర్మాన పత్రం అందజేత

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 9)

దుమ్ముగూడెం మండల పరిధిలోని గౌరవరం గ్రామపంచాయతీలో మద్యపానాన్ని నిషేధించాలని గ్రామపంచాయతీ సర్పంచ్ శ్యామల రవివర్మ ఆధ్వర్యంలో ప్రజలు బుధవారం తీర్మానించారు తీర్మాన పత్రాన్ని భద్రాచలం ఎక్సైజ్ సీఐ కృష్ణయ్యకు గ్రామపంచాయతీ సర్పంచ్ రవివర్మ అందించారు ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐతో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజల ఆరోగ్యం ఆర్థిక పరిస్థితులు ప్రజా ఆరోగ్యం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని పూర్తిగా మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని గ్రామసభ తీర్మానించిందని అందుకు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు దీనికి స్పందించిన ఎక్సైజ్ సీఐ తప్పకుండా చర్యలు చేపడతామని నెలకు నాలుగుసార్లు తనిఖీలు నిర్వహించి మద్యాన్ని అమ్మకుండా చూస్తామని హామీ ఇచ్చారు

## భూ సర్వే ప్రక్రియ నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 9)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ లైసెన్స్డ్ సర్వేయర్లకు సూచించారు బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో లైసెన్స్ కలిగిన సర్వేయర్లతో సమావేశం జరిగింది సర్వేకు సంబంధించిన కీలక పత్రాలను భద్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు వారికి ఫోల్డర్లను పంపిణీ చేశారు సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అలాగే క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే నివేదించి పరిష్కరించేలా చూడాలని తహసిల్దార్ సూచనలు జారీ చేశారు సర్వే విషయంలో ప్రజల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. డిప్యూటీ తాసిల్దార్ భరణిబాబు గిర్దావర్లు తదితరులు పాల్గొన్నారు.

**భూముల రీ సర్వే పై గ్రామసభ**

దుమ్ముగూడెం తహసిల్దార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అడివిరామవరం గ్రామంలో భూముల రీ సర్వే పై బుధవారం గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ గ్రామస్తులతో మాట్లాడుతూ భూముల రీ సర్వేకు ప్రజలు సహకరించాలని ఎటువంటి అపోహలకు తావు లేదని భూముల భద్రతకు రీ సర్వే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు భూ భారతి పై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు

## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 9)




దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రముఖ ప్రజాకవి స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ వైతాళికుడు కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీ కె.పి.డి. వరరాజు ముఖ్య అతిథిగా హాజరై ముందుగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కాళోజి నారాయణరావు జీవితం సాహిత్య ప్రస్థానం సామాజిక స్పృహ మరియు ప్రజా సమస్యలపై ఆయన చేసిన పోరాటాలను వివరించారుకాళోజీ తన రచనల ద్వారా సామాన్య ప్రజల కష్టాలను ఆకాంక్షలను సామాజిక అసమానతలను ప్రజల ముందుకు తీసుకువచ్చారని తెలిపారు ఆయన రచనల్లో తెలంగాణ ప్రజల జీవన విధానం భాష సంస్కృతి సామాజిక చైతన్యం స్పష్టంగా ప్రతిబింబిస్తాయని విద్యార్థులకు తెలిపారు ప్రజల పక్షాన నిలబడి అన్యాయాన్ని ప్రశ్నిస్తూ తన జీవితాన్ని ప్రజా చైతన్యానికి అంకితం చేసిన మహనీయుడని కొనియాడారువిద్యార్థులు కాళోజి నారాయణరావు జీవితం సాహిత్యం, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని మంచి పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కాళోజి నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు.



## ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి

బూర్గంపహడ్ ,ప్రభాతవార్త:

ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని ఎంపీడీవో కార్యాలయంలో జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో జమలారెడ్డితో పాటు కార్యాలయ సిబ్బంది కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జమలారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల్లో చైతన్యం నింపిన కాళోజీ సాహితీ, సామాజిక సేవలను ఈసందర్భంగా స్మరించుకున్నారు. ప్రజల సమస్యలను తన రచనల ద్వారా సమాజం ముందుకు తీసుకువచ్చిన కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఇంటిపై దాడికి ప్రేరేపించిన పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలి

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 9)



మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై కక్ష సాధింపు ధోరణితో ఆయన నివాసంపై దాడికి ప్రేరేపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాడికి పాల్పడిన వారందరిపై నిష్పక్షపాతంగా విచారణ చేసి కేసు నమోదు చేయాలని కోరుతూ దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో బి.ఆర్.ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఫిర్యాదు చేశారు ఈ ఫిర్యాదు అందించిన వారిలో పార్టీ మండల కన్వీనర్ కణితి.రాముడు కో కన్వీనర్ జానీ పాషా సోషల్ మీడియా మాజీ అధ్యక్షుడు దామెర్ల. శ్రీనివాస్ సొసైటీ డైరెక్టర్ కాలువ.పూర్ణయ్య నాయకులు అపక.వెంకటేష్ శీలం.రమేష్ సర్పంచ్ లు వాగే ఖాదరబాబు మడకం.జోగయ్య గుండి రవి అపక.అశ్విని శీలం.కమల తదితరులు పాల్గొన్నారు

## ఎర్రబోయినపల్లిలో పోషకాహార మాసోత్సవాలు

కల్లూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామంలో బుధవారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని నిర్మల జ్యోతి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాలు పిల్లలు అందరూ కూడా పౌష్టికాహారం క్రమం తప్పకుండా తినాలని సూచించారు. ఆహారంలో వైవిధ్యం, బ్యాలెన్స్ డైట్ గురించి వివరించారు.రక్తహీనత నివారణ చర్యల గురించి మరియు వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి తల్లులకు అవగాహన కల్పించారు. అక్షరాభ్యాసాలు ,అన్న ప్రాశ్నలు శ్రీమంతాలు సామాజిక వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ పొట్టు శ్రీనివాసరావు, ఏఎన్ఎం పద్మ జిపిఒ రాంబాయి, పంచాయతీ సెక్రటరీ సైదులు సెక్టార్ సూపర్వైజర్ సుజాత, అంగన్వాడి టీచర్లు యశోద, విజయలక్ష్మి వృ, ఆదిలక్ష్మి వృ, సుమలత, ఆశాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



## సేవాలాల్ సేన 12వ వార్షికోత్సవ వేడుకలు

**సారపాక గాంధీనగర్ తండాలో ఘనంగా జెండా ఆవిష్కరణ**

సారపాక, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలోని గాంధీనగర్ తండాలో సేవాలాల్ సేన 12వ వార్షికోత్సవ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్ ఆదేశాల మేరకు ఆంగోత్ రఘు అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాతిరాం మఠం ట్రస్టు చైర్మన్ అజ్మీర వెంకన్న, సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు సైదా నాయక్ బానోత్, మండల అధ్యక్షులు రాంబాబు నాయక్, యువజన అధ్యక్షులు ప్రేమ్ సింగ్ నాయక్ తదితరులు హాజరయ్యారు. భాస్కర్‌నగర్, గాంధీనగర్, సారపాక ప్రాంతాలకు చెందిన కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ సేన ఆవిర్భవించి 12 సంవత్సరాల కాలంలో బంజారా, గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా సాధించడం, 10 శాతం రిజర్వేషన్ సాధన, సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా కృషి చేయడం, పోడు భూముల పట్టాల కోసం పాదయాత్రలు నిర్వహించడం, ఏజెన్సీ డీఎస్సీ ద్వారా వందలాది మంది ఉపాధ్యాయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం వంటి విజయాలను సాధించినట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో గిరిజన జాతి ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, కార్యదర్శులు, గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు, కుల పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు అదుపులో బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 9)




దుమ్ముగూడెం మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులను నాయకులను దుమ్ముగూడెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు అసెంబ్లీ ముట్టడికి హైదరాబాద్ వెళ్తున్న వీరిని ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు అబ్బులోకి తీసుకున్న వారిలో బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కో కన్వీనర్లు కనితి రాముడు ఎండి జానీ పాషా సర్పంచులు ఉన్నారు

## కల్లూరు పట్టణంలో మట్టా దయానంద్ పరామర్శలు

కల్లూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త



రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బుధవారం కల్లూరు పట్టణంలో పలువురిని పరామర్శించారు. కల్లూరు పట్టణంలోని వచ్చా నాయక్ తండాకు చెందిన కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్ బానోత్ పంతులు తండ్రి బానోత్ రాములు మృతి చెందగా, ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా వచ్చా నాయక్ తండాలో ఇటీవల మృతి చెందిన కీ.శే. బానోత్ పద్మ దశదిన కర్మ కార్యక్రమానికి డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై, ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు. కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉస్మాన్ అలీతో పాటు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

పెనుబల్లి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త



కలుపు మందు ప్రభావం తో మండల పరిధిలోని అడవి మల్లెల గ్రామానికి చెందిన మాళావత్.ప్రేమ్ కుమార్ పత్తి చేను కు నష్టం కలిగింది. ప్రేమ్ కుమార్ ప్రత్తి చేను ప్రక్కనున్న కొండ్రుపాడు గ్రామానికి చెందిన రైతు రావి నరసింహారావు పామాయిల్ తోటను కౌలు కు తీసుకొని వ్యవసాయం చేస్తుండగా, అట్టి పామాయిల్ తోటలో కలుపు నివారణ కోసం 24 డి రసాయనం కలిపిక లుపు మందు కొట్టడంతో అట్టి కలుపు మందు తుంపర్లు తన ప్రత్తి పంట మీద పడడంతో తన పంటకు నష్టం జరిగిందని, ఆకులు మొత్తం పూర్తిగా ముడుచుకుపోయి ఎదుగుదల లేకుండా పోయిందని మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రాజుకు ఫిర్యాదు చేయగా మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రాజు బుధవారం అట్టిపత్తి చేనును వ్యవసాయ విస్తరణ అధికారి సమంత, రైతులతో కలిసి పరిశీలించారు. పంటకు నష్టం జరిగిందని దాని నివారణకు ఏం చర్యలు చేపట్టాలి అనేది రైతుకు సూచించారు.అంతేకాకుండా రైతు ఫిర్యాదు మేరకు పంట లక్షణాలను, పంట నమూనాలను జిల్లా వ్యవసాయ అధికారికి సిఫార్సు చేయనున్నట్లు ప్రసాద్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిసర పొలాల రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడలు వంచైనా 22 ఏ భూముల సమస్యను పరిష్కరిస్తాం

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావ రావు**

ప్రభాతవార్త గాంధీచౌక్: సెప్టెంబర్ 9.

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన 22 ఏ (నిషేధిత ఆస్తుల జాబితా) భూముల సమస్యపై భారతీయ జనతా పార్టీ సమరశంఖం పూరించింది. దశాబ్దాలుగా అనుభవిస్తున్న సొంత భూములపై హక్కులు లేక, క్రయవిక్రయాలు చేసుకోలేక లక్షలాది మంది పేద, మధ్యతరగతి రైతాంగం తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అలసత్వానికి నిరసనగా, బాధిత రైతులకు అండగా ఈ నెల 10వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నా చౌక్ లో బీజేపీ ఆధ్వర్యంలో భారీ 'మహా ధర్నా'కు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రిజిస్ట్రేషన్ల చట్టం 22 ఏ కింద అకారణంగా వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు తమ పిల్లల పెళ్లిళ్లు, ఉన్నత చదువులు, వైద్య అవసరాల కోసం భూములు అమ్ముకోలేక కన్నీరు మున్నీరవుతున్నారని నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాలను సరిదిద్దుతామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం సైతం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాకే చెందిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ శాఖను పర్యవేక్షి స్తున్నప్పటికీ, సొంత జిల్లాలోనూ, రాష్ట్ర వ్యాప్తంగానూ ఉన్న ఈ ప్రధాన సమస్యను పరిష్కరించడంలో ఏమాత్రం చిత్తశుద్ధి చూపకపోవడం దారుణమన్నారు. బాధితుల పక్షాన నిలబడలేని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆ పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని, ఆయన తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల సాధనలో భారతీయ జనతా పార్టీ ఎన్నటికీ వెనకడుగు వేయదని ఆయన స్పష్టం చేశారు. అవసరమైతే ప్రభుత్వ మెడలు వంచైనా సరే 22 ఏ జాబితాలో అకారణంగా చేర్చిన భూములను తొలగింపజేసి తీరుతామని హెచ్చరించారు. పాలకుల కళ్లు తెరిపించేలా, ప్రభుత్వానికి బాధితుల ఆవేదన తెలిసేలా ఈ నెల 10న జరగబోయే మహా ధర్నాను ఒక చారిత్రక ఘట్టంగా మలచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులతో పాటు.. 22ఏ చట్టం వల్ల నష్టపోయిన బాధితులు, రైతులు, సామాన్య ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని నెల్లూరి కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# పెంచిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలి

**ప్రగతిశీల మహిళా సంఘం ఖమ్మం**

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 9(ప్రభాత వార్త )

కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని ప్రగతిశీల మహిళా సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి పాల్గొని మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం నిత్యావ సర సరుకుల ధరలను అధికంగా పెంచి,సామాన్య, మధ్యతరగతి ప్రజల మీద భారాలు మోపినారని,ఇది దుర్మార్గమైన చర్యకు నిదర్శనమని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు.ఇప్పటికే ప్రజలు పెట్రోల్, డీజిల్,వంటగ్యాస్ మరియు ఆరోగ్యానికి సంబంధించిన మందులు వైద్య ఖర్చులు, కరెంటు చార్జీలు, బట్టలు వంటివి పెంచి నారు. ఈ చార్జీల భారాలతో ప్రజలుఇబ్బందులు పడుతూ ఉంటే మోడీ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజలపై నిత్యావసర సరుకుల




అయినటువంటి మంచి నూనె, పంచదార, పప్పులు, ఉల్లిగడ్డ ధరలను పెంచి సామాన్య మానవులు బ్రతకలేని పరిస్థితికి దిగజార్చార ని ఆమె విమర్శించారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలను నెరవేర్చడం కోసం పని చేస్తోందని మరియు ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి నెరవేర్చకుండా తిరిగి ప్రజల మీద భారాలు వేయటం అవకాశవాదం,ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని ఆమె ప్రభుత్వం ని విమర్శించారు.ప్రధాని మోడీ ప్రభుత్వం అంబానీ, అదా ని లాంటి కార్పొరేటు బహుళ జాతి కంపెనీల ప్రయోజనాలు కాపాడటం కోసం పనిచేస్తున్నారు, పెంచిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని, మరియు 14 రకాల నిత్యావసర సరుకులను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందించాలని ఆమె మోడీ ప్రభుత్వాన్ని కోరారు..అలాగే ప్రజల కొనుగోలు శక్తికి అనుకూలంగా ధరలను నిర్ణేశించాలి అని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడతామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద మోడీ ప్రభుత్వం పెంచిన అధిక ధరలను తగ్గించాలని నిరసిస్తూ ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలోవినూత్న నిరసన కార్యక్రమం. మరియు ర్యాలీ చేయడం జరిగింది. .ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు టి.రూన్సీ, జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ, జిల్లా నాయకులు గోగినపల్లి సరోజిని, పరిమిల, అనసూయ, సుగుణ, సునీత,సీత, నిర్మల, పుల్లమ్మ, మరియమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా ఇన్వాసివ్ మిట్రాక్లిప్ ప్రొసీజర్

**హైటెక్ సిటీ యశోద**

**హాస్పిటల్ లో అరుదైన చికిత్స**

ఖమ్మం వైద్యవిభాగం, సెప్టెంబర్ 9(ప్రభాత వార్త )

హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా అరుదైన శాస్త్ర చికిత్స నిర్వహించామని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ డాక్టర్స్ తెలిపారు. బుధవారం నగరంలోని యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కార్డియాలజీ డాక్టర్ కళా జితేందర్ జైన్ మాట్లాడుతూ... గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో అత్యంత విషమ స్థితిలో ఉన్న 60 ఏళ్ల పేషెంట్‌కు , యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కార్డియాలజీ మరియు పల్మోనాలజీ బృందాలు విజయవంతంగా మినిమల్లీ ఇన్వాసివ్ మిట్రాక్లిప్ ప్రొసీజర్‌ను చేసి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించాయి.ఆ పేషెంట్ దాదాపు మూడు వారాలుగా వెంటిలేటర్ సపోర్ట్‌పై ఉన్నారు.అంతేకాకుండా , తీవ్రమైన మిట్రల్ రిగర్గిటేషన్ (గుండె కవాటం సమస్య)తో బాధపడుతున్నారు.దీనివల్ల ఆయనకు పదే పదే హార్ట్ ఫెయిల్యూర్ సమస్య ఎదురైంది,పేషెంట్ గుండెలోని మిట్రల్ వాల్వ్ సరిగ్గా




మూసుకోకపోవడం వల్ల,రక్తం వెనక్కి ప్రవహించి గుండెపై తీవ్రమైన ఒత్తిడి పడుతోంది . పేషెంట్ యొక్క విషమ పరిస్థితి , ఊపిరితిత్తుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని,డాక్టర్లు మినిమల్లీ ఇన్వాసివ్ పద్ధతిని ఎంచుకున్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే మిట్రల్ రిగర్గిటేషన్‌ను తగ్గించే ఈ మిట్రాక్లిప్ ప్రొసీజర్‌ను కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కళా జితేందర్ జైన్ మరియు కార్డియాలజీ బృందం, సీనియర్ కన్సల్టెంట్ క్లినికల్ !! ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ) డాక్టర్ వి. నాగార్జున మాటూరు మరియు క్రిటికల్ కేర్ బృందంతో సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా పూర్తి చేశారు . పేషెంట్ పరిస్థితి చాలా విషమంగా ఉండటం,తీవ్రమైన మిట్రల్ రిగర్గిటేషన్, ఊపిరితిత్తుల సమస్యలు ఉండటం , అలాగే కొన్ని వారాల పాటు వెంటిలేటర్ పైనే ఉండటం వల్ల ఇది చాలా సవాలుతో కూడుకున్న కేసు.ఇలాంటి హై రిస్క్ పేషెంట్లకు,సాధారణ ఓపెన్ హార్ట్ సర్జరీకి బదులుగా మిట్రాక్లిప్ లాంటి మినిమల్లీ ఇన్వేసివ్ విధానం ఒక మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది . ఈ ప్రొసీజర్ విజయవంతం కావడంతో పేషెంట్ గుండె పరిస్థితి మెరుగుపడింది . అలాగే పెద్ద సర్జరీ వల్ల వచ్చే ప్రమాదాలను నివారించి , పేషెంట్ త్వరగా కోలుకునేలా చేయగలిగాముఅని అన్నారు.ఈ ప్రొసీజర్ తర్వాత , పేషెంట్ ఆరోగ్య పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల కనిపించింది.చికిత్స జరిగిన కేవలం నాలుగు రోజులకే ఆయనను హాస్పిటల్ నుండి విజయవంతంగా డిశ్చార్జ్ చేశారు.యశోద హాస్పిటల్స్ యొక్క మల్టీడిసిప్లినరీ విధానం , అత్యాధునిక ఇంటర్వెన్షనల్ కార్డియాక్ సామర్థ్యాలు , అలాగే కార్డియాక్, పల్మనరీ మరియు క్రిటికల్ కేర్ విభాగాల సమన్వయంతో అత్యంత సంక్లిష్టమైన,హైరిస్క్ గుండె పేషెంట్లకు సైతం మెరుగైన చికిత్స అందించగల సత్తాకు ఈ విజయమే ఒక నిదర్శనం అని అన్నారు.ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ప్రతి నెల 2వ 4వ బుధవారాలు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్స్ డి. బాలరాజు,డి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఘాటుగా స్పందించిన బిఆర్ఎస్ నాయకులు

ప్రభాతవార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 9.

ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఘాటుగా స్పందించారు. కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల మోసపూరిత పాలనను ఎండగడుతూ ఈ నెల 2వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా,ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.శాసనసభను కౌరవ సభగా మార్చిన కాంగ్రెస్ ఈ శాసనసభ సమావేశాల్లో ప్రజా సమస్యలు రైతు రుణమాఫీ, ఫీజు రియింబర్స్మెంట్, స్కాలర్షిప్ లు, సీతారామ ప్రాజెక్టు వంటి అంశాలపై చర్చ జరుగుతుందని రాష్ట్ర ప్రజలు ఎదురుచూశారు. కానీ ప్రజా




సమస్యలను ఎదుర్కొనే దమ్ము, ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభను కౌరవ సభగా మార్చిందని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అదానీ, అంబానీ బొమ్మలు వేసుకుని నల్ల టీ షర్టుతో పార్లమెంట్ కు వెళ్లి నిరసన తెలపవచ్చు. అదే హక్కు తెలంగాణలో బీఆర్ఎస్ కు లేదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ మరణాన్ని కోరిన ఎమ్మెల్యే సభ్యత్వం రద్దు చేయాలి బాధ్యత కలిగిన ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే శాసనసభ సాక్షి గా తెలంగాణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ చనిపోవాలని కోరుకోవడం అత్యంత దారుణం, సభ్యతా రహితం, మానవత్వం లేని చర్య. ఇలాంటి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుని, శాసనసభ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, బివ్వల తిరుమలరావు, బొమ్మెర రామ్మూర్తి, హెచ్ ప్రసాద్, ఆరెంపల వీరభద్రం, బలుసు మురళి కృష్ణ, కొడిరెక్కల ఉమా శంకర్, నారమళ్ళ వెంకన్న, పిడదల రామ్మూర్తి, కోడి రెక్కల ఫ్రాన్సిస్, సద్దాం, మొహమ్మద్ రఫీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై 'మరణ' వ్యాఖ్యలు

**షాద్‌నగర్ ఎమ్మెల్యే తీరుపై**
**బీఆర్ఎస్ భగ్గు..**
**హాని చేయడానికి ప్రేరేపించేలా**
**వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపణ..**
**ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి కఠిన**
**చర్యలు తీసుకోవాలని డిమాండ్..**
**కేసీఆర్ భద్రతను తక్షణమే**
**సమీక్షించాలని కోరిన**
**ఖమ్మం బీఆర్ఎస్ నేతలు**



ఖమ్మం టౌన్,ప్రభాతవార్త

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకరయ్య చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయని బీఆర్ఎస్ ఖమ్మం నాయకులు అన్నారు. కేసీఆర్ మరణాన్ని కోరేలా, ఆయనకు హాని కలిగించే విధంగా ప్రేరేపించే ధోరణిలో వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమని మండిపడ్డారు. సెప్టెంబర్ 8న ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా, ళ్మి( లో ప్రసారం ద్వారా విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయని తెలిపారు. రాజకీయ ప్రత్యర్థిపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమేనని, అయితే వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, హింసకు దారితీసేలా వ్యాఖ్యలు చేయడం మాత్రం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం మౌనం వహించకూడదని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఒక ప్రజాప్రతినిధి చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో ఉద్రిక్తతలకు, అనుచరుల మధ్య ఘర్షణలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఎమ్మెల్యే శంకరయ్య చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలపై సమగ్ర దర్యాప్తు జరిపి, భారతీయ న్యాయ సంహితలోని నిబంధనల మేరకు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వ్యాఖ్యల వెనుక ఉద్దేశం ఏమిటి, వాటి వల్ల ఎలాంటి పరిణామాలకు అవకాశం ఉందన్న అంశాలపైనా దర్యాప్తు చేయాలని కోరారు. ఈ వ్యవహారంలో మరెవరైనా ప్రోత్సహించినా, సహకరించినా వారి పాత్రను కూడా విచారించాలని అన్నారు. ఈ వ్యాఖ్యల నిపథ్యంలో కేసీఆర్ భద్రతను ప్రభుత్వం తక్షణమే సమీక్షించాలని బీఆర్ఎస్ ఖమ్మం నాయకులు డిమాండ్ చేశారు. ఆయనకు ఎలాంటి హాని జరగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలకు ఒక పరిమితి ఉండాలని, ఆ పరిమితి దాటితే ప్రభుత్వం చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. వినతిపత్రం అందించిన వారిలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్, మాజీ కార్పొరేటర్లు కూరాకుల వలరాజు, నాగండ్ల కోటేశ్వరరావు, దండ జ్యోతి రెడ్డి అయ్యప్ప రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బీరెడ్డి నాగచంద్రారెడ్డి, దేవభక్తుని కిషోర్ బాబు, కొనకంచి ప్రసాద్, కోలేటి రాధాకృష్ణ, జాబిశెట్టి శ్రీనివాసరావు, చిలకల వెంకట నరసయ్య, పొదిలి నాగరాజు, యాకూబ్ పాషా, మారగాని సుదర్శన్, వంగవీటి శ్రీనివాసరావు, చల్లగుండ్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లకు ముచ్చెమటలు

**రైస్ మిల్లులో ధాన్యం నిలువలపై**
**రెవిన్యూ సిబ్బందికి శిక్షణ**
**తల్లాడ లో శిక్షణ ఇవ్వడంపై**
**అంతర్యం ఏమిటో**
**ప్రభుత్వానికి మిల్లర్లకు మధ్య**
**జరుగుతున్న పోరు వల్ల తీసుకున్న**
**నిర్ణయ మా**



తల్లాడ సెప్టెంబర్ 9: ప్రభాతవార్త

రైస్ మిల్లర్లకు ప్రభుత్వానికి మధ్య అగాధం పెరుగుతుండగా ప్రభుత్వం ఖమ్మం జిల్లాలోని తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ గిర్దావర్ సివిల్ సప్లై సిబ్బందికి తల్లాడ రైస్ మిల్లులో ఉన్న ధాన్యం రాశుల నిలువలపై అవగాహన పెంపొందించడం కోసం శిక్షణ కార్యక్రమం ఏర్పాటుపై సర్వత్ర చర్చ కొనసాగుతుంది బుధవారం ఉదయం 9 గంటల వరకు ముందుగా తాసిల్దార్లకు శిక్షణ అని అనుకోగా క్షణాల్లోనే డిప్యూటీ తాసిల్దారులు సివిల్ సప్లై అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో డిఎస్ఓ చందన కుమార్ ల పర్యవేక్షణలో మండలానికో వాహనంతో సిబ్బంది మిల్లుల వద్దకు చేరుకోగానే రైస్ మిల్లర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి సాధారణ పౌరులు అటుగా వెళ్లేవారు మాత్రం ఇంకేముంది మిల్లులో తనిఖీలు చేస్తున్నారని గుసగుసలాడుకుంటుండగా వ్యాపారుల్లో మాత్రం అలజడి రేకెత్తింది ఇటీవల మిల్లర్లు ప్రభుత్వ విధానాలపై సమ్మెకు సిద్ధమంటూ ప్రకటన చేయడంతో ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి గతంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ నిల్వ లు తనిఖీ ఎలా చేయాలో శిక్షణ పేరుతో పిల్లలకు వణుకు పుట్టించడం కోసం ప్రభుత్వం వ్యూహాత్మకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి సివిల్ సప్లై సిబ్బంది విజిలెన్స్ అధికారులు తక్కువ మంది ఉండడంవల్ల సివిల్ సప్లై కమిషనర్ భవిష్యత్తులో యాప్ ద్వారా మిల్లులో ధాన్యం నిలువలు తనిఖీకి వెళ్లే ముందు అధికారులు వ్యవహార శైలి ఎలా తనిఖీలు చేయాలో యాప్ ద్వారానే వారికి సమాచారం అందించడం ద్వారా నూతన వరుడికి శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది కొందరు వ్యాపారులు ప్రభుత్వ దయా దాక్షిణ్యాల మీద వ్యాపారాలు చేసుకుంటూనే ప్రభుత్వంపైనే విమర్శలు చేయడాన్ని ప్రధానంగా సిఎంఓ వర్గాలు సీఎం ఈ విషయంపై కఠినంగా ఉన్నార నేప్రచారం లేకపోలేదు అక్కడక్కడ విజిలెన్స్ సివిల్ సప్లై సిబ్బంది కి ఇస్తున్న ప్రాధాన్యత రెవిన్యూ సిబ్బందికి వ్యాపారులు ఇవ్వడం లేదని చర్చ కొనసాగుతుండగా దీనిపై రెవెన్యూ సిబ్బంది కూడా మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు తెలిసింది గతంలో ఎన్నడూ లేని విధంగా రెవెన్యూ సిబ్బందిని మిల్లులో నిలువలపై లెక్కలు తెలుసుకోవడం కోసం ఈ నిర్ణయం తీసుకోవడంపై కూడా చర్చ కొనసాగుతుంది కొన్ని సందర్భాల్లో కేసులు నీరు కారుతున్నాయని విమర్శలను దృష్టిలో ఉంచుకొని రెవిన్యూ సిబ్బందిని కూడా బాంబే ట్రైప్ గుజరాత్ ఆంధ్ర పేరుతో బిల్లులో నిలువ చేసే ధాన్యం రాశులను సాంకేతిక అధికారి గా పనిచే సి పదవి విరమణ పొందిన రామచంద్ర రావు తో శిక్షణ ఇప్పించినట్లు తెలిసింది ఏది ఏమైనా ప్రభుత్వ నిర్ణయం రైస్ మిల్లర్లకు భవిష్యత్తులో లాభం నష్టం చేయనుందా అంటే కాల మే నిర్ణయించాల్సి ఉంటుంది.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందులతో బూర్గంపాడు మండల కేంద్రానికి చెందిన సాధనాల నాగేశ్వరరావు (39) మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగేశ్వరరావు మాంసం దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం గ్రామ శివారులో ఆయన మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై మృతుడి భార్య మాధవి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆర్థిక నష్టాలకు సంబంధించిన అంశాలను ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మేడా ప్రసాద్ వెల్లడించారు.

# సర్ దరఖాస్తులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ అర్హుల ఓట్లు తొలగింపునకు గురి కావద్దు

కారేపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



సింగరేణి గ్రామపంచాయతీ లో సర్ (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) కార్యక్రమంలో నిర్వహిస్తున్న గ్రామ సభను జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ బుధవారం తనిఖీ చేశారు. సర్ సర్వే సందర్భంగా వచ్చిన అభ్యంతరాలపై ఎలక్షన్ కమీషన్ ఓటర్లకు వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేసివాటి నివృత్తి కోసం బూత్ లవారిగా గ్రామసభలు నిర్విహిస్తున్నారు. ఎలక్షన్ కమీషన్ నోటీసులు అందుకున్న ఓటర్లు నోటీసులో తెల్పిన అభ్యంతరాలపై తగు పత్రాలుసమర్పించాల్సి ఉంటుంది. అభ్యంతరాల పరిశీలన కార్యక్రమాని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ అధికారులతో పలు సూచనలు చేశారు. అర్హులైన ఓటరు పేరును ఎట్టి పరిస్థితిలోను తొలగింపుకు గురికావద్దన్నారు. అభ్యంతరాల పరిశీలనలో మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు గ్రామసభకు వచ్చి తగు పత్రాలు సమర్పించేలా బీఎల్వో లు చైతన్యం చేయాలని కోరారు. ఎప్పటికప్పుడు ఎలక్షన్ కమీషన్ వెబ్ సైట్ లో ఆన్ లైన్ చేయాలని ఆదేశించారు. ఆడినల్ కలెక్టర్ వెంట ఎంపిడీవో పద్మ, సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్, కార్యదర్శి నెహ్రూ తదితరులు ఉన్నారు.

# పోషకాహార లోపాన్ని నివారించేందుకు సమతుల్య ఆహారం తీసుకోవాలి

**జిల్లా మహిళా సంక్షేమ అభివృద్ధి అధికారి ప్రమీల**

కామేపల్లి, సెప్టెంబర్ 9ప్రభాతవార్త :

గర్భిణీలు, బాలింతలు చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు సమతుల్య ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని జిల్లా మహిళా సంక్షేమ అభివృద్ధి అధికారి ఏ.ప్రమీల అన్నారు. బుధవారం కామేపల్లి మండలం కొత్త లింగాల1 అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా మహిళా సంక్షేమ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లులకు సూచించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం, పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు. కామేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ ఉమ మాట్లాడుతూ సెప్టెంబర్ 8 నుండి అక్టోబర్ 8 వరకు ఈ పోషణ మాసం కార్యక్రమాలను ప్రతి అంగన్వాడి, మండల స్థాయిలో జరిపి ప్రజల్లో పోషకాహార ప్రాధాన్యతను వివరించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారాన్ని గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ అంగన్వాడీ కేంద్రంలో ఉన్న న్యూట్రీ గార్డెన్ ను చూసి అన్ని అంగన్వాడీలలో ఇదే విధంగా గార్డెన్ ను అభివృద్ధి చేసుకుని వాటిలో పండించే మందులు లేని ఆకుకూరలు, కూరగాయలు సెంటర్ లో వండే వంటల్లో వాడుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో పోషకాహార ప్రాముఖ్యతను తెలియజేస్తూ వివిధ రకాల ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, చిరు ధాన్యాలు, పోషక పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ బి.వరలక్ష్మీ ్మ, స్కూల్ హెడ్మాస్టర్ డి.మల్లిక, టీచర్ శ్రీదేవి, డాక్టర్ రిషిత, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్ రావు, ఏ ఎన్ ఎం ముంతాజ్ ,అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## జోగ్గూడెం లో శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉన్న మినీ వాటర్ ట్యాంక్ తొలగింపు

**కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలోశిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉన్న మినీ వాటర్ ట్యాంక్ ను బుధవారం తొలగించారు.రెండో వార్డులో ఉన్న ఆ వాటర్ ట్యాంక్ ను సర్పంచ్ భూక్య సైదమ్మ లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ జరపల అనిత గణేష్,బీజేపీ రెండో వార్డుమెంబర్ ధరావత్ బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో తొలగించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హట్కర్ శంకర్ నాయక్,బానోత్ భీమ, బానోతు రవీందర్,అరుణ, శాంతి,భారతి,శ్రేళ్లీ,మాంగని, అజ్మీర లాల,అజయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లగూడెం లో మంచినీటి బోరుకు మరమ్మతులు

**కామేపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామం లో మంచినీటి చేతి పంపుకు బుధవారం మరమ్మతులు నిర్వహించారు.స్థానిక సర్పంచ్ లకావత్ సునీత, ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి విజయ్ ఆధ్వర్యంలో బోరు రిపేరు పనులు నిర్వహించి వినియోగంలోకి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమం లో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీ నారాయణ, పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ఈనెల 11న నాన్‌వెజ్ వ్యర్థాల వేలం

**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో సేకరించే నాన్‌వెజ్ వ్యర్థాల బహిరంగ వేలం ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ దిలీప్ తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వేలం ప్రక్రియకు ఈనెల 3న జరగాల్సి ఉండగా అవసరమైన పూర్తి, సరైన పత్రాలను సమర్పించలేదని మున్సిపల్ అధికారులు వెల్లడించారు. దీంతో ప్రక్రియను పూర్తి చేయడం సాధ్యపడలేదని, పారదర్శకత కోసం, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలాన్ని తిరిగి 11వ తేదీన నిర్వహించనున్నట్లు వివరించారు. పట్టణ పరిధిలో నాన్‌వెజ్ వ్యర్థాలను సక్రమంగా నిర్మూలించి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం ద్వారా ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే ఈ వేలం ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ రికవరీ

### బాధితుడికి అప్పగించిన పోలీసులు

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**



పోగొట్టుకున్న మొబైల్‌ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అశ్వారావుపేట పోలీసులు రికవరీ చేసి బాధితుడికి తిరిగి అప్పగించారు. గత నెల 1న అనంతారం గ్రామానికి చెందిన మద్దిపాటి చిట్టిబాబు తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు. దీంతో అశ్వారావుపేట పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ వివరాలను నమోదు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్‌ను గుర్తించి రికవరీ చేశారు. అనంతరం బుధవారం బాధితుడు మద్దిపాటి చిట్టిబాబుకు మొబైల్‌ను తిరిగి అప్పగించారు. ఫోన్ రికవరీ కావడంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే పోలీసులను సంప్రదించి సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని అశ్వారావుపేట ఎస్సై యాయాతి రాజు సూచించారు.

## అంకంపాలెంలో తెలుగు భాషా దినోత్సవం

**దమ్మపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**



ప్రముఖ కవి, సాహితీవేత్త, తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో బుధవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం శారద, డిప్యూటీ వార్డెన్ నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలుత కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు భాష ప్రాధాన్యత, గొప్పతనం, తెలుగు సాహిత్యానికి కాళోజీ నారాయణరావు చేసిన సేవలను ఉపాధ్యాయులు విద్యార్థినులకు వివరించారు. మాతృభాష పట్ల ప్రతి ఒక్కరూ అభిమానం పెంచుకోవాలని, తెలుగు భాషను పరిరక్షించే ఒచడంతో పాటు భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలోని తెలుగు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు భాషా ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కెసిఆర్‌పై హత్యకు కుట్ర జరిగిందంటూ ఫిర్యాదు

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**




తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హత్య చేసేందుకు కుట్ర జరిగిందంటూ మండల కో ఆర్డినేటర్ జూపల్లి రమణ రావు ఆధ్వర్యంలో బుధవారం పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద జరిగిన పరిణామాల నేపథ్యంలో, కెసిఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కుట్ర జరిగిందని ఫిర్యాదులో ఆరోపించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు ఇతరుల పాత్రపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి .శ్రీరామమూర్తి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాష్ రావు, మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పేట ఏరియా ఆసుపత్రిలో జనరల్ సర్జరీ సేవలకు శ్రీకారం

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

స్థానిక ఏరియా ఆసుపత్రిలో మరో కీలక వైద్య సేవ అందుబాటులోకి వచ్చింది. ఇప్పటివరకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉన్న రోగులకు ఇకపై స్థానికంగానే జనరల్ సర్జరీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆసుపత్రిలో కొత్తగా అయిదుగురు వైద్యులు విధుల్లో చేరడంతో వైద్య సేవలు మరింత విస్తరించాయి. ఇందులో భాగంగా జనరల్ సర్జన్ డాక్టర్ అంబటి శైలేంద్ర కుమార్ ఆధ్వర్యంలో దమ్మపేట మండలానికి చెందిన మెడియం జ్యోతికి మోకాలి పైభాగంలో ఉన్న కణితిని తక్కువ మోతాదులో మత్తు మందు ఇచ్చి విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమం లో జనరల్ సర్జన్ అంబటి శైలేంధ్ర కుమార్, మత్తువైద్య నిపుణులు డాక్టర్ మోనిక, ఆరఎంఒ డాక్టర్ మోనిక, హెడ్ నర్సింగ్ ఆఫీసర్ వర్ధిని, నర్సింగ్ ఆఫీసర్ సుజాత, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ హత్యకు కుట్ర

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 09:**



బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపిస్తూ మణుగూరు మండల భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు బుధవారం మణుగూరు ఎస్ హెచ్ ఓకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కుట్ర వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ తో పాటు మరి కొంతమంది హస్తం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అసెంబ్లీలో జరిగిన రాజకీయ వాదనలను పురస్కరించుకుని, ఒక వర్గాన్ని కావాలని రెచ్చగొట్టి, పెద్ద ఎత్తున వాహనాల్లో గుండాలను తీసుకుని కేసీఆర్ నివాసముంటున్న ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లారని తెలిపారు. ఈ సందర్భంలో మీడియా ఇంటర్వ్యూలలో మాట్లాడిన ఈర్లపల్లి శంకర్, కేసీఆర్‌ను చంపాలి అని బహిరంగంగా వ్యాఖ్యానించిన వీడియోలు టీవీ, సోషల్ మీడియాలో ప్రసారమయ్యాయని వివరించారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక, ప్రజల్లో కేసీఆర్‌కు పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేకే ఇటువంటి హత్యాయత్నాలకు పాల్పడుతున్నారని నాయకులు ఆరోపించారు. కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో అవమానకరమైన, బెదిరింపు వ్యాఖ్యలు చేశారని వారు గుర్తుచేశారు. ఈ కుట్రదారులపై పూర్తిస్థాయి విచారణ జరిపి, హత్యాయత్నం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను వారు కోరారు.

## ఘనంగా సేవాలాల్ సేన ఆవిర్భావ వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09:** మణుగూరు మండలం



సుందరయ్య నగర్‌లో సేవాలాల్ సేన 12వ వార్షికోత్సవ ఆవిర్భావ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు . సేవాలాల్ సేన వ్యవస్థాపకులు భూక్య సంజీవ్ నాయక్, తెలంగాణ రాష్ట్ర సభ్యులు బాణోత్ హుస్సేన్ నాయక్ ల ఆదేశాల మేరకు మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించి సేవాలాల్ సేన జెండాను నాయకులు ఆవిష్కరించారు. సేవాలాల్ సేన పినపాక నియోజకవర్గ సలహాదారులు ఇస్లావత్ కోటియా నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర నిర్మల, మణుగూరు మండల అధ్యక్షులు గూగులోత్ రవి నాయక్, మహిళా అధ్యక్షురాలు ఇస్లావత్ ద్వాలి, మహిళా ఉపాధ్యక్షురాలు గూగులోత్ కవిత, నాయకులు బాణోత్ శాంతి, అజ్మీర రాజేష్ నాయక్, అజ్మీర గణేష్ నాయక్, భూక్య నాగేశ్వరరావు నాయక్, బాణోత్ మంగమ్మ, గూగులోత్ రమేష్ నాయక్, మండల సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కాళోజీ స్ఫూర్తితో తెలంగాణ భాష గౌరవాన్ని పెంచాలి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 09:**



ప్రజాకవి కాళోజీ నారాయణరావు జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాళోజీ కేవలం కవి మాత్రమే కాకుండా, ప్రజా గొంతుకగా, తెలంగాణ భాష, సాహిత్యం, సాంస్కృతిక ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. కాళోజీ పట్ల గౌరవసూచకంగా వారి జన్మదినాన్ని మాతృభాషా దినోత్సవంగా జరుపుకోవడం మనందరి నైతిక బాధ్యత అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ విధానానికి అనుగుణంగా తెలంగాణ భాషా సాంస్కృతిక గౌరవాన్ని నలుదిశలా చాటేందుకు ప్రతీ ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం డి.వెంకట రామారావు, ఏరియా ఇంజనీర్ వి.మధన్ నాయక్, ఏజీఎం (ఈ అండ్ ఎం) సీహెచ్.రాంబాబు, ఏజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, ఏరియా సర్వే అధికారి ఎల్.దయాకర్, క్వాలిటీ హెచ్ఓడీ నాగ రమేష్, .సుదర్శన్ రెడ్డి, కె.శ్రీనివాస్, పి.రమేష్, బి.శ్యామ్ ప్రసాద్, కే.శ్రీనివాస్, వి.రామేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కు ఏ హాని జరిగినా సీఎం రేవంత్‌రెడ్డిదే బాధ్యత

**ఫామ్‌హౌస్ పై రౌడీ మూకల దాడి**

**యత్నం కుట్రపూరితం**

**కేసీఆర్ పైఉద్దేశపూర్వక కుట్రలు**

**చేస్తున్నారని మండిపాటు**

**వీర్లపల్లి శంకర్ తక్షణమే రాజీనామా**

**చేయాలని డిమాండ్**

**పోలీస్ స్టేషన్‌లో ప్రభుత్వంపై ఫిర్యాదు**



**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 09:**

బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్నట్లు ఆరోపిస్తున్న అవాంఛనీయ ఘటనపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.కేసీఆర్ భద్రతకు ముప్పు కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేసీఆర్‌కు ఏదైనా హాని జరిగితే అందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాల్సి ఉంటుందని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా హెచ్చరించారు.కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై రౌడీ మూకలతో దాడికి యత్నించడం సాధారణ ఘటన కాదని,దీని వెనుక రాజకీయ కుట్ర ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.ఈ విషయంపై జరుగుతున్న వాంఛనీయ సంఘటనలపై, ప్రభుత్వంపై,స్థానిక అశ్వాపురం పోలీస్ స్టేషన్లో బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో లిఖిత పూర్వకమైన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్ భద్రత విషయంలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ,ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే ఆయనపై వివిధ రకాలుగా ఒత్తిడి తీసుకురావడానికి, భయభ్రాంతులకు గురిచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు తాజాగా ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్న ఘటన కూడా అదే కుట్రలో భాగమా అనే అనుమానాలను వ్యక్తం చేశారు.ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనకు సంబంధించి ఈర్లపల్లి శంకర్ తీరుపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.కెసిఆర్ చావుకు ఎదురెళ్లి తెలంగాణ తెచ్చిన పోరాటయోధుడని,ఆ ఫలాలను నేడు అనుభవిస్తూ తెలంగాణ సాధకుడు,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చావు కోరడం వెనక కుటిలయత్నాలు దాగి ఉన్నాయని అన్నారు.ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ఈర్లపల్లి శంకర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా ప్రతినిధులు,ప్రతిపక్ష నాయకుల భద్రత విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులు,నాయకులు నిరక్ష్యం వహిస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయని హెచ్చరించారు.ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్న ఘటనపై బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ప్రభుత్వ వైఖరిపై,ఘటనకు సంబంధించిన అంశాలపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.కేసీఆర్‌కు ఏదైనా హాని జరిగితే అందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతకు రక్షణ కల్పించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత అని, రాజకీయ కక్షలకు తావులేకుండా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు.కేసీఆర్‌పై జరుగుతున్నాయని ఆరోపిస్తున్న వరుస పరిణామాలను బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి.ప్రతిపక్షాన్ని అణచివేసే ప్రయత్నాలు మానుకోవాలని,రాజకీయ విభేదాలను రాజకీయంగానే ఎదుర్కోవాలని హితవు పలికారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించి ప్రతిపక్ష నేతలను వేధిస్తోందనే భావన ప్రజల్లో కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి,దాడి యత్నం వెనుక ఉన్న వ్యక్తులు,వారి ఉద్దేశాలను వెలుగులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. పోలీస్ శాఖ ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ భద్రత విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన ప్రకటన చేయాలని,ఫామ్‌హౌస్ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ శ్రేణులు కోరాయి.లేని పక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి,సీనియర్ నాయకులు ఈదర సత్యనారాయణ,వెన్న అశోక్ కుమార్,చుంచు రామ్మూర్తి,కంచుగట్ల వీరభద్రం,నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,భూక్యా చందులాల్ సర్పంచులు ముర్రం సమ్మయ్య, కొంద్రు సోమయ్య, ఉప సర్పంచులు దేవున బోయిన మహేష్,చల్లా రాజేష్,గొర్రెముచ్చు వెంకట రమణ,నజీర్ షోను తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**మరిపెడ,సెప్టెంబర్9,ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా బుధవారం మరిపెడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు సాహిత్య, సామాజిక రంగాల్లో చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రజల సమస్యలను తన రచనల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చిన కాళోజీ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఇమామ్, జూనియర్ అసిస్టెంట్ గోపి, సౌజన్య, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపేట జిపిలో తాగునీటి కష్టాలను తీర్చాలని కలెక్టర్‌కు వినతి

### -సర్పంచ్ ప్రవీణ్ నాయక్

**బయ్యారం,ప్రభాతవార్త,సెప్టెంబర్9:**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో నెలకొన్న తాగునీటి సమస్యపై కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ గ్రామంలో గత 15 రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,తాగునీటి



కోసం గ్రామ ప్రజలు నానా ఇబ్బ ందులు పడుతున్నారని,సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే గ్రామంలో కొత్తగా తవ్వించిన బోరు బావికి మోటార్,పైప్‌లైన్ మంజూరు చేసి మిషన్ భగీరథ నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు అవసరమైన నిధులు,అనుమతులు మంజూరు చేయాలని సర్పంచ్ వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల సురేష్,ధనసరి భద్రయ్య పాల్గొన్నారు

## కాళోజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

### -తహసీల్దార్ నాగరాజు

**బయ్యారం,ప్రభాతవార్త,సెప్టెంబర్9:**

ప్రజాకవి,స్వాతంత్ర్య సమరయోధుడు,పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతిని మండల తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ నాగరాజు కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజల జీవన భాషకు కాళోజీ ప్రాధాన్యత కల్పించారని అన్నారు.తెలంగాణ యాస,భాషకు తన రచనల ద్వారా గౌరవం తీసుకొచ్చిన కాళోజీ..నిజాం నిరంకుశత్వం,రాచరికపు అణచివేత, ప్రజా పోరాటాలపై తన కలంతో నిరంతరం పోరాడారని పేర్కొన్నారు.పేదలు,సామాన్యుల పక్షాన నిలిచిన కాళోజీ..అన్యాయాన్ని ఎదిరించే తత్వాన్ని,ప్రశ్నించే స్వభావాన్ని ప్రజల్లో పెంపొందించారని తెలిపారు.తెలంగాణ ప్రజల ఉద్యమ ధ్వనిగా నిలిచిన ఆయన అన్ని సందర్భాల్లో తెలంగాణ వాదానికి కట్టుబడి ఉన్నారని తహసీల్దార్ నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలుసందీప్,ఉపేందర్,వెంకన్న రెవిన్యూ సిబ్బంది చిరంజీవి,ముత్తయ్య,స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న వేడుకలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణిప్రసాద్ తెలిపారు. బుధవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్‌లతో సమావేశం నిర్వహించగా మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వాణిప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలలో పర్యాటక రంగ అభివృద్ధికి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించి, వివిధ శాఖల సమన్వయంతో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలని తెలిపారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని ఆకర్షణీయమైన కార్యక్రమాలను నిర్వహించాలని,యువతలో పర్యాటక రంగంపై ఆసక్తిని పెంపొందించి, జిల్లాలలో పర్యాటక ప్రదేశాల ప్రచారం, అభివృద్ధి కోసం ఆసక్తి కలిగిన యువతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 142 పర్యాటక ప్రాంతాలను గుర్తించిన నేపథ్యంలో,ఆయా ప్రాంతాలలో సందర్శకులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు,మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రజలలోకి తీసుకు వెళ్లేందుకు వినూత్న ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఫిల్మ్ టూరిజం ద్వారా పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించాలని తెలిపారు. యాక్షన్ ప్లాన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు,ప్రభుత్వం పర్యటక రంగ అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే జిల్లాలోని ఆధ్యాత్మిక, పర్యటక ప్రదేశాలలో అభివృద్ధి కోసం సంబంధిత అధికారులతో కలిసి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు,హౌసింగ్ పీడీ పురుషోత్తం, టూరిజం జిల్లా నోడల్ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, తదితరులున్నారు.

## ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి

### -జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్9,ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరై, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ తెలంగాణ ఆత్మను,ప్రజల జీవనాన్ని,సామాజిక స్పృహను తన కవిత్వంలో ప్రతిబింబించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.తెలుగు మాత్రమే కాకుండా ఉర్దూ, హిందీ, మరాఠీ, ఆంగ్లం, తదితర భాషల్లో కూడా కవితలు రచించిన బహుభాషా కోవిదుడిగా కాళోజీ నిలిచారని తెలిపారు.సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేసిన ప్రజా కవిగా కాళోజీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు,ఐడీఓసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

